SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ బుధవారం 19-4-1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటం 59 సంచిక 19 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ప్రెస్ డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

304019

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్‌తో వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుతున్నది
తప్పక చదవండి

అందమైన వజ్రములు
ద్విగుణీకృతమైన
ఆనంద మిచ్చే బహుమతి...
అది మంచిదై వుండాలి
పైగా మీరే యివ్వండింది
శ్రేష్ఠమైన వజ్రములకు
పేరు పొందిన
బి. పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రతన్ బజారు, మద్రాస్-3.

# ట్రిబ్యునల్‌తో నిమిత్తం లేకుండా కృష్ణా జలాల వివాదానికి పరిష్కారం

## ఆంధ్ర, మైసూరు తదితర రాష్ట్రాలకు కేంద్రం సలహా: మైసూరు ముఖ్యమంత్రి వెల్లడి

### అవసరమైతే మధ్యవర్తిత్వానికి కేంద్ర ప్రభుత్వ సంసిద్ధత

బెంగుళూరు, ఏప్రిల్ 18:

ట్రిబ్యునల్‌తో నిమిత్తం లేకుండా, కృష్ణా నదీజలాల వివాదాన్ని పరిష్కరించుకునే విషయం ఆలోచించండి అని కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్, మైసూరులకు ఈ వివాదానికి సంబంధించిన ఇతర రాష్ట్రాలకు సలహా ఇచ్చిందని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్ ఇవాళ రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు.

ట్రిబ్యునల్‌తో నిమిత్తం లేకుండా, ట్రిబ్యునల్‌కు వెలుపల ఆయా రాష్ట్రాలతో చర్చలు జరిపి పరిష్కారం కుదుర్చుకొనడానికి అవకాశమే అభ్యంతరం లేదని శ్రీ ఉర్స్ చెప్పారు.

కృష్ణానదీ జలాలపై శాసనసభలో ఎదుర్కొన ప్రశ్నల పరంపరకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొనడానికి తాను ఈ మధ్య ఢిల్లీ వెళ్లినప్పుడు, కేంద్ర ప్రభుత్వం ఈవలహా ఇచ్చిందని సంబంధిత వివాదాలు పరిష్కారం కుదుర్చడానికి మధ్యవర్తిగా తాను సహాయపడగలనని కూడా కేంద్ర ప్రభుత్వం చెప్పిందని ఆయన తెలియజేశారు.

కృష్ణా నదీజలాల వివాదం ప్రస్తుతం ట్రిబ్యునల్‌లో ఉన్నది. ట్రిబ్యునల్ వివారణ పూర్తి అయి తీర్పు రావడానికి ఇంకా మూడు లేదా నాలుగు సంవత్సరాలు పట్టవచ్చు.

ఈ నదీ జలాల వివాదం విషయమై కేంద్రప్రభుత్వం ఈ విధంగా సలహా యివ్వడం గురించి ముఖ్యమంత్రి చెప్పగానే, ప్రతిపక్షంలో కొందరు పరిష్కారం న్యాయంగా ఉంటుందా? అని శంకలు వెలిబుచ్చారు. కేంద్ర ప్రభుత్వంలో ఫిరోజ్‌షన్ విద్యాశాఖ మంత్రిగా డా: కె. ఎల్. రావు ఉండగా, ఆంధ్రప్రదేశ్ పట్ల పక్షపాతంగా ఆయన వ్యవహరించినట్లు ఇంతకుముందే తెలిసి వుండకూడా, రాష్ట్ర ప్రభుత్వం ఎట్లా చర్చలు జరుపగలుగుతోంది అని కొందరు ప్రశ్నించారు.

ఈ అభిప్రాయంతో తాను ఏకీభవించనని పాలకపక్షపు తిరగబడిన ఈ ఆరోపణ (డా: రావుపై) ఎంతవరకు సమర్థనీయమో, మైసూరుకు ఆయన ఏదైనా అన్యాయం చేశారేమో చూడాలి. వుంటుందని ముఖ్యమంత్రి అన్నారు.

దానిపై ప్రతిపక్ష నాయకుడు శ్రీ హెచ్. డి. దేవెగౌడ లేచి ఇప్పటి సభ ఉప నాయకుడు (శ్రీ చెన్నబసప్ (అప్పట్లో పి. డబ్ల్యు మంత్రి) శ్రీ హెచ్. ఎస్. నాగ్డిగౌడ (మేజర్ ఫిరోజ్ మంత్రి) వారు ప్రతిపక్షంలో ఉండగా డా: రావు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు కదా అని అడిగారు.

తన పార్టీ వారెవరో ప్రతిపక్షంలో ఉండగా చెప్పిన ఏదో మాటలతో తనకు సంబంధం లేదని, అందుకు తాను బాధ్యుడను కాదని ముఖ్యమంత్రి జవాబు చెప్పారు.

### కృష్ణానదికి కొయానా నదీ జలాలు

బెంగుళూరు, ఏప్రిల్ 18: కృష్ణా లోయలోని పట్టణాలు, గ్రామాలకు త్రాగే నీటి అవసరాలు తీర్చడానికిగాను కొయానా నదీజలాలను తరలించే విషయమై ఒక ఒప్పందం త్వరలో జరగగలదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ ఉర్సు శాసన సభలో వెల్లడించారు.

ఈ ఒప్పందానికి తుది మెరుగులు దిద్దడానికి మైసూరు అధికారులు మహారాష్ట్ర వెళ్లారన్నారు. కొయానా నదీజలాల తరలింపువల్ల మహారాష్ట్రకు విద్యుత్ సమస్యలో రాగల కొరతను మైసూరునుంచి సమస్యలేసే తీర్చడానికి ఈ ఒప్పందంలో ఏర్పాటు జరుగుతుందని కూడా ఆయన అన్నారు.

### జాతీయ జల, విద్యుత్ గ్రిడ్

కేంద్రం తీవ్రంగా ఆలోచిస్తున్నదని మైసూరు ముఖ్యమంత్రి వెల్లడి

బెంగుళూరు ఏప్రిల్ 18: నీరు, విద్యుచ్ఛక్తికి సంబంధించి జాతీయ గ్రిడ్‌లను ఏర్పాటు చేయడానికి అవకాశాలను గురించి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ ఉర్సు శాసన సభలో చెప్పారు.

ఈ ఆలోచన ప్రకారం ఉత్తరాది నదులను దక్షిణాది నదులతో కలుపుతారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ విషయం చర్చకు రాలేదని తెలియజేశారు.



గురువారంనాడు ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రులు శ్రీయుతులు చవాన్, ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, సుబ్రహ్మణ్యం, ఏ. పి. షిండే.

## నేపాల్ నుంచి భారత్‌కు విద్యుచ్ఛక్తి

### ఒప్పందం కుదిరే అవకాశాలు: లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: నేపాల్ తన జల విద్యుచ్ఛక్తిని భారతకు విక్రయించే అవకాశాలు కలవని నేడు లోక్‌సభలో నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ ఉపమంత్రి శ్రీ కుకిల్ చెప్పారు.

నేపాల్‌లోని చిసాపాని జల విద్యుత్ కేంద్రం నుంచి భారత్‌కు సరఫరా చేయబడుతుంది. నేపాల్‌నుంచి మొదటగా బీహార్, యు. పి., హర్యానా, పంజాబ్‌లకు విద్యుత్ సరఫరా కాగలదని, అయితే ఈ విషయంలో రెండు దేశాల మధ్య ఇంతవరకు ఒప్పందం కుదరలేదని ఆయన తెలిపారు.

ఒక సభ్యుని ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, 27 లక్షల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే 20 విద్యుత్ పథకాలు అనుకున్నప్పటికీ ఇంకా పని ప్రారంభించలేదని, సాధన సంపత్తి విషయంలో జాగు జరిగినందున ఇతర కట్టడాల నిర్మాణం నెమ్మదిగా సాగుతున్నందున నాల్గవ ప్రణాళిక పూర్తి అయ్యే నాటికి పని ప్రారంభం కావచ్చునని చెప్పారు.

గంగా—కావేరినందులను కలిపే పథకం కలదని, అంతే తప్ప గోదావరి—కావేరినదులను కలిపే పథకం ప్రత్యేకంగాలేదని మంత్రి పేర్కొన్నారు.

—:o:—

### కేరళ మిశ్రమ మంత్రివర్గం: ముఖ్యమంత్రి వ్యాఖ్య

తిరువేంద్రం, ఏప్రిల్ 18: కేరళలో ఇప్పుడున్న మిశ్రమ మంత్రివర్గం వ్యవస్థలో మార్పు వుంటుందని తాను భావించడంలేదని, కేంద్రంలో ఇంతటి యోచనలు కలవని కూడా తాను భావించడంలేదని ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమేనన్ నేడిచ్చిన విలేకరులకు చెప్పారు.

### గీత పనివారల సమస్యల పరిశీలన

రాష్ట్రస్థాయి సంఘం ఏర్పాటు: మంత్రి వివరణ

నల్గొండ, ఏప్రిల్ 18: తాటిచెట్టు పులో గీతచెట్ల రిజర్వేషన్లను ఎత్తివేయడానికి ఎక్సయిజ్ పన్నుల్లోని 24 వ సెక్షనును సవరించాల్సిన ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఎక్సయిజ్ మంత్రి శ్రీ మహేంద్రనాథ్ పోలంపల్లి గీతపనివారల సమావేశంలో చెప్పారు.

గీత పనివారల సమస్యల ప్రస్తావిస్తూ గీత పనివారల సమస్యల పరిశీలనకు రాష్ట్రస్థాయి ప్రభుత్వం సంఘాన్ని ఏర్పరుస్తున్నదని శ్రీ మహేంద్రనాథ్ అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలో బలమైనవర్గాల వారు వారి సముద్దరణకు సహాయం పొందుతున్నారని అన్నారు.

నల్గొండజిల్లాలో 93 గీత పనివారల సంఘాలలో 89 పని చేస్తున్నాయన్నారు. 1971—72 లో 1472 గీత పనివారల సంఘాలు పని చేశాయన్నారు. గీత పనివారల సమస్యలనన్నింటిని ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. శాసన సభ్యుడు శ్రీ కొండా లక్ష్మణబాపూజీ కూడా ప్రసంగించారు.

## దక్షిణ వియత్నామ్‌లోని కమ్యూనిస్టు స్థావరాలపై 524 సార్లు విమాన దాడి

### అమెరికా ప్రకటన: సైగాన్ మండలంపై ఉధృతంగా బాంబింగ్: హనోయ్ దళాలచే 42 విమానాలు, 13 యుద్ధ నౌకలు ధ్వంసం

సైగాన్, ఏప్రిల్ 18:

అమెరికా యుద్ధ విమానాలు నేడు దక్షిణ వియత్నామ్‌లోని వియత్కాంగ్ స్థావరాలపైనా, ఉత్తర వియత్నామ్ దళాలున్న స్థావరాలపైనా 524 సార్లు దాడిచేసి మున్నెన్నడూ లేనంత పెద్ద పెట్టున బాంబులవర్షం కురిపించాయి.

1969 తర్వాత ఇంత హెచ్చు సంఖ్యలో విమాన దాడులు జరగడం గాని, పెద్ద సంఖ్యలో బాంబులు వేయడం గాని ఇదే ప్రథమమని సైగాన్‌లోని అమెరికా సైన్యాధికారులు ప్రకటించారు.

అమెరికా విమాన నౌకా దళాలకు చెందిన వందలాది ఫైటర్—బాంబర్ విమానాలు దక్షిణ వియత్నాం అంతటా గల యుద్ధరంగాలపై నేడు దాడులుజరిపి బాంబులు వేశాయి.

కొన్ని యుద్ధ మండలాలలో లెక్కకు మిక్కిలిగా బాంబులు వేయడం జరిగిందని సైగాన్ సైనిక ప్రాంతంలోకి హెచ్చుకువచ్చిన వియత్కాంగ్ దళాలపై పెద్ద యెత్తున బాంబులు వేయబడినవని సైన్యాధికారులు చెప్పారు.

సైగాన్ మండలంలో గల అన్‌లాక్‌నగరాన్ని ఆక్రమించుకున్న వియత్కాంగ్ దళాలను తరిమి వేయడానికి అమెరికా విమానాలు నేడు పెద్ద ఎత్తున బాంబింగు జరిపాయి.

ఈ నగరం తదితర ప్రాంతాలలో నేడు 205 సార్లు విమానదాడులు జరిగాయి.

ఈ దాడులలో బి—52 రకం బాంబర్ విమానాలు 20 సార్లు పాల్గొన్నాయి.

ఈ నెల ఆరవతేదీనుంచి ఇంతవరకు అమెరికా విమానాలు ఉత్తర వియత్నాం పై పెద్ద సార్లు దాడి చేసి బాంబులు వేశాయి. ఈ దాడులలో అనేక వందల మంది మరణించారు. మరి అనేకవందల మంది క్షత గాత్రులైనారు.

అమెరికా యుద్ధ నౌకల దర్యాప్తు సంఘం హనోయ్‌లో నేడు పై విషయాలను వెల్లడించింది.

హనోయ్ పై గత ఆదివారం నాడు జరిగిన విమాన దాడిలో 13 మంది పౌరులు మరణించారని మరి 27 మంది గాయపడారని, ఆస్తి పాస్తులకు తీవ్ర నష్టం వాటిల్లినదని ఈ సంఘం తెలియజేసింది.

అమెరికా విమానదాడులలో ఒక బ్రిటిష్ వాణిజ్యనౌక, మరొక సోవియట్ నౌక, ఒక తూర్పు జర్మన్ వాణిజ్యనౌక దెబ్బతిన్నవని, ఈ నెల 6 నుంచి 16 వ తేదీ వరకు 13అమెరికా యుద్ధ నౌకలు ధ్వంసమైనవని, 42 యుద్ధ విమానాలు కూల్చివేయబడినవని ఈ సంఘం తెలియజేసింది.

### అమెరికా విపణిలో చైనా ప్రవేశం

భారత్ వాణిజ్యానికి దెబ్బలేదట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: అమెరికా విపణిలో చైనా ప్రవేశించినందువల్ల అమెరికా—భారత్‌ల వాణిజ్యానికి ఇంతవరకు పెద్దగా దెబ్బ తగులు లేదని నేడు లోక్‌సభలో విదేశీ వాణిజ్య శాఖ ఉపమంత్రి శ్రీ ఎ. సి. జార్జి ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా తెలియ జేశారు.

బ్రిటన్‌కు సూలు సప్లాయి ఎగుమతిపై ఇంతవరకు కొత్త ఒప్పందాన్ని కుదుర్చుకోలేదని పాత ఒప్పందం ఈ ఏడాది చివర వరకు కొనసాగాలని బ్రిటన్ కోరిందని ఆయన చెప్పారు.

## ఇండో-చైనాలో అమెరికా జోక్యానికి 9 మాసాల్లో స్వస్తి

### సెనెట్ ఉపసంఘం నిర్ణయం: నిధుల కేటాయింపు నిలిపివేస్తూ తీర్మానం

వాషింగ్టన్, ఏప్రిల్ 18: ఇండో—చైనాలో అమెరికా సైనిక చర్యలన్నింటిని ఈ సంవత్సరాంతానికి ముగించేందుకు విధులను పూర్తిగా నిలిపివేస్తూ అమెరికా సెనెట్ విదేశ సంబంధాల ఉపసంఘం నిన్న తీర్మానించింది.

తీర్మానంపై వోటింగుజరుగగా తొమ్మిది వోట్లు అనుకూలంగా వచ్చాయి. ఒకవోటు వ్యతిరేకంగా పడింది.

ఉత్తర వియత్నామ్‌పై బాంబులు వేయడాన్ని, ఇండో—చైనాలో నిక్సన్ అనుసరిస్తున్న విధానాలను ఈ సమావేశంలో పక్షాలు విమర్శించారు.

ఇండో—చైనా యుద్ధంలో అమెరికా జోక్యాన్ని తొమ్మిది మాసాలలో ఎలాగైనా చేశారని నేడు లోక్‌సభలో విదేశవాణిజ్య శాఖఉపమంత్రి శ్రీ ఎ. సి. జార్జి శ్రీ నవల్ కిశోర్ శర్మకు తెలియజేశారు.

వారిని న్యూయార్క్‌లోను, మాంట్రియల్‌లోను నియమించటం జరిగింది. డెప్యుటేషన్‌పై నియామకం గడువు ముగియగానే, తిరిగి రావలసిందిగా వారిని ఆదేశించటం జరిగింది. ఆ విధంగా రాని పక్షంలో వారికీవారి కుటుంబాలకూ విమానం చార్జీలు ఇవ్వనందుకు ఆదేశించటం జరుగుతుందని కూడా హెచ్చరిక చేయబడింది. అయినా రాజీనామాచేసి, ఆ మీదట వారు అక్కడే వుండి పోయారు.

ప్రస్తుత నిబంధనల క్రింద అట్టి ఉద్యోగులను తిరిగి స్వదేశం రప్పించే అవకాశం ప్రభుత్వానికి లేదు అని శ్రీ జార్జి పేర్కొన్నారు.

భిన్న అవకాశాలను వారు దుర్వినియోగం చేశారని శ్రీమతి సావిత్రి శ్యామ్ అన్నమాటలో ఉపమంత్రి ఏకీభవించారు.

ముందు ముందు ప్రభుత్వం ఇతోధిక అధికారాలను కలిగివుండగలదని ఆయన అన్నారు.

—:o:—

### చేనేత ఎగుమతి సంస్థ ఉద్యోగులు ఆరుగురి రాజీనామా

#### విదేశాలలో డెప్యుటేషన్ గడువు పూర్తి అయినా తిరిగి రాని వైనం: మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: విదేశాలకు డెప్యుటేషన్‌పై పంపబడిన హస్తకళలు, చేనేత వస్త్రాల ఎగుమతుల సంస్థకు చెందిన ఆరుగురు ఉద్యోగులు, వారి డెప్యుటేషన్ గడువు ముగిసిన తర్వాత సర్వీసునుంచి రాజీనామా చేశారని నేడు లోక్‌సభలో విదేశవాణిజ్య శాఖఉపమంత్రి శ్రీ ఎ. సి. జార్జి శ్రీ నవల్ కిశోర్ శర్మకు తెలియజేశారు.

వారిని న్యూయార్క్‌లోను, మాంట్రియల్‌లోను నియమించటం జరిగింది. డెప్యుటేషన్‌పై నియామకం గడువు ముగియగానే, తిరిగి రావలసిందిగా వారిని ఆదేశించటం జరిగింది. ఆ విధంగా రాని పక్షంలో వారికీవారి కుటుంబాలకూ విమానం చార్జీలు ఇవ్వనందుకు ఆదేశించటం జరుగుతుందని కూడా హెచ్చరిక చేయబడింది. అయినా రాజీనామాచేసి, ఆ మీదట వారు అక్కడే వుండి పోయారు.

ప్రస్తుత నిబంధనల క్రింద అట్టి ఉద్యోగులను తిరిగి స్వదేశం రప్పించే అవకాశం ప్రభుత్వానికి లేదు అని శ్రీ జార్జి పేర్కొన్నారు.

భిన్న అవకాశాలను వారు దుర్వినియోగం చేశారని శ్రీమతి సావిత్రి శ్యామ్ అన్నమాటలో ఉపమంత్రి ఏకీభవించారు.

ముందు ముందు ప్రభుత్వం ఇతోధిక అధికారాలను కలిగివుండగలదని ఆయన అన్నారు.

—:o:—

### భారత్‌కు 60 వేలమంది అమెరికన్ యాత్రీకులు

న్యూయార్క్, ఏప్రిల్ 18: ఈ ఏడాది కనీసం 60 వేల మంది అమెరికనులు భారత్‌ను సందర్శించవచ్చునని వాషింగ్టన్‌లోని భారత రాయబారి కార్యాలయం, అమెరికా యాత్రికుల సంస్థలకు చేసిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

## అపోలో-16 గమనం మార్పు: వేగం పెంపు

### గురువారంనాడు చంద్రకక్ష్యలో ప్రవేశం

హ్యూస్టన్, ఏప్రిల్ 18 చంద్రమండలానికి నిర్దిష్ట వ్యవధిలో చేరుకొనడానికి వీలుగా అపోలో—16 వ్యోమగాములు తమ నౌక గమనాన్ని చేరు మొదటిసారిగా మార్చి పని చేసుకున్నారు.

నౌకలోని ప్రధాన ఇంజన్‌కు గల రాకెట్ రెండు సెకన్లపాటు ప్రేలగా నిన్నటి వేగం కంటే 13 కిలో మీటర్ల వేగం ఇప్పుడు అదనంగా పెరిగింది.

నౌక గమనాన్ని మార్చిన తర్వాత రాకెట్ ఇంజన్ సక్రమంగా ప్రేలిందని అనుకున్న ప్రకారమే నౌక పయనిస్తున్నదని కమాండర్ జాన్ యంగ్ హ్యూస్టన్‌లోని ప్రయోగ కేంద్రం అధికారులకు వర్తమానం పంపారు.

ఈ నౌకలో జాన్ యంగ్, చార్లెస్ డ్యూక్ ధారుగా కె. మాటింగ్లీ ఉన్నారు.

నౌక వెలువల పూతగావున్న రంగు పూర్తిగా వెరిగిపోయినా నౌకకు ఎట్టి ప్రమాదం లేదని ప్రయోగ కేంద్రం అధికారి జేమ్స్ ఎ. మాక్డివిట్ ప్రకటించారు. ఈ విషయాన్నే ఆయన వ్యోమగాములకు కూడా తెలియజేశారు.

#### సగం దూరం పయాణం

అపోలో—16 వ్యోమనౌక నేటి ఉదయం ఆయిదుగంటల సమయానికి సగందూరం దాటి ప్రయాణం చేసింది.

ఇప్పటి వేగాన్ని బట్టి ఈ నౌక గురువారం నాడు చంద్రకక్ష్యలో ప్రవేశిస్తుంది.

'చంద్రనౌక' ఉపరితలంపై గల రంగు పెచ్చులు ఊడినప్పుడు నిన్న రాత్రి తాము ఆందోళన చెందామని వ్యోమగాములు పేర్కొన్నారు.

ఈ సమస్యపై హ్యూస్టన్‌లోని ఇంజనీర్లు ఇతర నిపుణులు దీర్ఘచర్చలు జరిపారు. రంగు పెచ్చులు ఊడిపోవడంవల్ల నౌకకు ఎలాంటి ప్రమాదంలేదని ఇంజనీర్లు ఏకాభిప్రాయానికి వచ్చిన తర్వాత ఆ విషయాన్ని అపోలో—16 వ్యోమగాములకు తెలియజేశారు.

అపోలో—16 గురువారంనాడే చంద్ర మండలంపై దిగుతుంది.

### ఎక్సర్‌సైజు పుస్తకాల తయారీదారుల ఇబ్బందులు

ఆంధ్రపత్రిక (ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 18: జంట నగరాలలోని ఎక్సర్‌సైజు బుక్స్ తయారీదారులు నిన్న 'బంద్' జరిపారు. ఈ పుస్తకాల తయారీదారులకు రాజమండ్రి కాగితం మిల్లువారు కాగితం సప్లయి చేయ నిరాకరించినందున వీరు నేడు బంద్ జరిపినట్లు పేర్కొంటున్నారు.

74మంది సభ్యులతో ఆంధ్రప్రదేశ్ ఎక్సర్‌సైజు పుస్తకాల తయారీదారుల సంఘం ఏర్పాటయింది.

కాగితం మిల్లువారు సహకరించనందున ఎక్సర్‌సైజు పుస్తకాల తయారీదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సంఘం అధ్యక్షుడు శ్రీ నారాయణరావు, కార్యదర్శి శ్రీ ఎం. ఎ. రషీద్‌లు చెప్పారు.

తయారయే అయిదువేల టన్నుల కాగితంలోను 250 టన్నులు సంఘంకు కేటాయించాలన్నారు. ఎక్సర్‌సైజు పుస్తకాల ధర తగ్గిందనికి తాము సంసిద్ధులుగా ఉన్నామన్నారు.

ప్రభుత్వంవార జోక్యం కల్పించుకుని సంఘానికు సహాయం చేయవలసిందిగా వారుకోరారు.

—:o:—

### ఖమ్మంజిల్లా గ్రామంలో హత్య

#### నార్కోటిక్స్టుల దాడి

ఆంధ్రపత్రిక (ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 18: ఖమ్మం జిల్లా బానాపురం గ్రామంలో ఈ నెల 15వ తేదీన సాయంత్రం 30 మంది నార్కోటిక్స్ కమ్యూనిస్టు కార్యకర్తలు కర్రలు, మారణాయుధాలతోను బెండునాగయ్య అనే వ్యక్తిని హత్య చేసినట్లు నేడిక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికిచేరిన వర్తమానాన్ని అనుసరించి తెలుస్తున్నది.

భూమికి సంబంధించిన తగాదా రాజకీయ వైరం ఈ హత్యకు కారణమైనట్లు పోలీసు వర్గాల ద్వారా తెలుస్తున్నది.

—:o:—

### లంబాడీగుంపు దాడి

#### ఆస్తి దోపిడీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 18: నుపాజూబ్ నగర్‌జిల్లా ఎండాపూర్ గ్రామంపై ఈ నెల 14వ తేదీన రాత్రి ఒక లంబాడీ గుంపు దాడి చేసి రు.4850 విలువగల ఆస్తి దోచుకున్నట్లు నేడిక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

లంబాడీ ముఠా గాలిలోకి కాల్పులు జరిపి ప్రజలను భయ భ్రాంతులను చేసినట్లు తెలుస్తున్నది. వారు రాళ్లు విసిరి కొందరు గ్రామస్థులను గాయపరచినట్లు తెలుస్తున్నది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తంతి, తపాల శాఖ నిర్వహణకు ప్రత్యేక సంస్థ

### లోక్‌సభలో సూచన: మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: తంతి, తపాల సర్వీసుల నిర్వహణకు ఒక ప్రత్యేక సంస్థను నెలకొల్పాలని ఎచ్చిన సూచనను కమ్యూనికేషన్ల శాఖ మంత్రి శ్రీ హెచ్. ఎస్. బహుగుణ నేడు లోక్‌సభలో తిరస్కరించారు.

తన మంత్రిత్వ శాఖ సద్దులపై జరిగిన చర్చకు ఆయన సమాధానమిస్తూ కొంత మంది సభ్యులు చేసిన ఈ సూచనకు అర్థం తంతి, తపాల సర్వీసులను వాణిజ్యం క్రిందకు తేవడమేనని ఈ విధంగా చేయడం వల్ల సామాన్య ప్రజలు నష్టపోతారని చెప్పారు.

కాగితం కొరత వల్ల రానున్న మాసాలలో కొన్ని తపాల పత్రాలకు కొంతవరకూ కొరత రావచ్చునని శ్రీ బహుగుణ హెచ్చరించారు.

వి. పి. పి., రిజిస్టర్డ్ ఎక్నాలెడ్జిమెంట్ పత్రాల పై కొద్ది సుంకం వసూలు చేసే ప్రతిపాదన కలదని ఆయన తెలిపారు.

టెలిఫోన్ బిల్లులలో అదనపు మొత్తాలు పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నవని అందుచేత కొన్ని రోజుల పాటు టెలిఫోన్ వాడకపోతే వాడని కాలంలో బిల్లు చెల్లించవలసిన అవసరం వుండదని, అప్పుడు అదనపు బిల్లులు వస్తే లోపం తెలుసుకొనడానికి వీలుంటుందని మంత్రి సూచించారు.

తంతితపాల సర్వీసులను మెరుగుపరచడానికి తాను గట్టిగా కృషి చేయగలనని ఆయన హామీ యిచ్చారు.

తపాల శాఖకు నష్టం వస్తున్నదని, ఒక పోస్టు కార్డును 10 పైసలకు విక్రయిస్తున్నామని, కాని దానిపై తపాల శాఖకు నగటున 18.55 పైసలు ఖర్చు అవుతున్నదని, అదే రీతిగా ఒక వార్తా పత్రికను రవాణా చేయడం వల్ల తమ శాఖ 22 పైసలు చొప్పున నష్టపోతున్నదని శ్రీ బహుగుణ పేర్కొన్నారు.

కృతజ్ఞత

తేదీ 31-3-72 న మద్రాస్, రాజేశ్వరీ కల్యాణ మండపంలో, మా జ్యేష్ఠ కుమార్తె చిరంజీవి, సౌభాగ్యవతి విజయలక్ష్మి కిన్నీ చిరంజీవి సూర్యప్రసాదరావు నకునున్న జరిగిన వివాహమునకు హాజరైన, బంధుమిత్రులకు, సినిమా పరిశ్రమలోని పెద్దలకు, టెలిగ్రాములు, లేఖల ద్వారా శుభాశీస్సులను అందజేసిన సన్నిహితులకు, స్నేహితులకు, పాత్రికేయులకు మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.

శ్రీమతి & శ్రీ ఎస్. వి. రంగారావు,
190, హబిబుల్లా రోడ్, మద్రాస్ - 17.

# డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ & ట్రెయినింగ్

(మినిస్ట్రీ ఆఫ్ లేబర్ & రీహాబిలిటేషన్)

## సెంట్రల్ ఎంపాయిమెంటు ఎక్స్ఛేంజి

**పత్రికా నెం: 7/72** ఈ క్రింద వివరించిన ఉద్యోగములకు తేదీ 25—4—1972 వరకు నిర్ణయింపబడిన ప్రోఫార్మాలో దరఖాస్తులు దాఖలు చేయకోరడమైనది. సదరు ప్రోఫార్మాను తాము తమ పేర్లు రిజిస్టరుచేయించుకొనియున్న తమ సమీప యూనివర్సిటీ ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజినుండి పొందవచ్చును / కానీ చేసికొనవచ్చును. ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజిద్వారా పంపని దరఖాస్తులు గుర్తింపబడవు. ప్రభుత్వ ఉద్యోగములందున్న దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను పరియైన మార్గముద్వారా సెంట్రల్ ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి, 2—ఏ/3 కుందన్‌మాన్షన్, అవధీలోడ్, న్యూఢిల్లీ వారికి పంపవలెను. ఈ విషయములో అడ్వాన్సు కాపీలుగాని లేక యొట్టి ఉత్తర ప్రత్యుత్తరాలుగాని గుర్తింపబడవు. కేంద్ర ప్రభుత్వము వారి ఎస్టాబ్లిష్‌మెంటులకు పెడ్యూల్డు కులములు / తెగల అభ్యర్థులు ఇంటర్వ్యూకు పిలువబడిన యెడల వారికి నిబంధనల ప్రకారము ప్రయాణపు అలవెన్సులు యివ్వబడును. యీ అభ్యర్థులకు అయిదు యేండ్ల వరకున్ను ఎక్సు — సర్వీస్‌మెన్ వగైరాకు నిబంధనలలో తెలుపబడినట్లున్ను, హెచ్చు వయోపరిమితి సడలింపులుకూడా వుండగలవు. ఒక్కొక్క ఉద్యోగమునకు ఒక్కొక్క దరఖాస్తు పంపుచూ, అందు యీ ప్రకటన నెంబరు, ఉద్యోగము యొక్క పరున నెంబరు, తెలుపవలెను. అయా ఉద్యోగములకు అనర్హులైనవారు దరఖాస్తు చేయకూడదు.

1. చీఫ్ డ్రాఫ్ట్స్‌మెన్—ఒకరు: జీతము: రు. 450—575. వయస్సు: 18—35 యేండ్లు. అర్హతలు: వివిధ యూనివర్శిటీలు/స్టేట్‌బోర్డ్సు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, మినిస్ట్రీ ఆఫ్ లేబర్ వగైరా గుర్తించిన డ్రాఫ్ట్స్‌మెన్‌షిప్ డిప్లమా / సర్టిఫికేట్ మరియు కనీసము అయిదు యేండ్ల అనుభవము.

2. డ్రాఫ్ట్స్‌మెన్— (గ్రేడ్—I ఏడు సూరు:— (ఒకటి పెడ్యూల్డు కులములకు, ఒకటి పెడ్యూల్డు తెగలకు). జీతము: రు. 330—425. వయస్సు: 18—35 యేండ్లు. అర్హతలు: వివిధ యూనివర్శిటీలు / స్టేట్‌బోర్డ్సు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, మినిస్ట్రీ ఆఫ్ లేబర్ వగైరా గుర్తించిన డ్రాఫ్ట్స్‌మెన్‌షిప్ డిప్లమా మరియు సర్టిఫికేట్ (మెకానికల్ ఇంజనీరింగ్) కనీసము మూడు యేండ్ల అనుభవము.

(పైన తెలుపబడిన 1 మరియు 2 వరకు రెండున్నర ఉద్యోగములు డిఫెన్స్ రిసర్చి & డెవలప్‌మెంటు లేబరేటరీ, హైదరాబాద్‌కు చెందినవి.)

3. చీఫ్ (డ్రాఫ్ట్స్‌మెన్—ఒకరు: ఏరియల్ డెలివరీ రిసర్చి డెవలప్‌మెంటు & ఎస్టాబ్లిష్‌మెంటు, ఆగ్రా కంటోన్మెంటు. జీతము: రు. 450—575. వయస్సు: 18—35 యేండ్లు. అర్హతలు: వివిధ యూనివర్శిటీలు/స్టేట్ బోర్డ్సు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్ట్రీ ఆఫ్ లేబర్ గుర్తించిన డ్రాఫ్ట్స్‌మెన్‌షిప్ డిప్లమా / సర్టిఫికేట్ మరియు అయిదు యేండ్ల అనుభవము.

4. ఛార్జిమెన్ (గ్రేడ్ II— ఇద్దరు: (పెడ్యూల్డు కులములు / తెగల అభ్యర్థులు) జీతము: రు. 250—380. వయస్సు: 18—35 యేండ్లు. అర్హతలు: పెడ్యూల్డు కులములకు చెందినటి ఒక ఈ ఉద్యోగము కు— సివిల్ ఇంజనీరింగునందు డిప్లమా మరియు రెండు యేండ్ల అనుభవము. పెడ్యూల్డు తెగలకు చెందిన ఒక ఉద్యోగము కు— ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ నందు డిప్లమా మరియు రెండు ఏండ్ల అనుభవము.

5. అసిస్టెంటు పోర్‌మెన్— ఒకరు: (పెడ్యూల్డు తెగలకు). జీతము: రు.370—500. వయస్సు: 18—35 యేండ్లు. అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగ్‌నందు డిగ్రీ మరియు ఒక యేడాది అనుభవము లేక మెకానికల్ ఇంజనీరింగ్ నందు డిప్లమా మరియు నాలుగు యేండ్ల అనుభవము.

(4 మరియు 5 వరుస నెంబర్లకు చెందిన ఉద్యోగములు డిఫెన్స్ రిసర్చి & డెవలప్‌మెంట్ అర్హనైజేషన్, పూనాకు చెందినవి. సెక్రెటరీ బోర్డువారి యిష్టమేరకు అనుభవమును లగ్గించవచ్చును).

6. ఆర్టిస్ట్— కమ్— ఫోటోగ్రాఫర్— ఒకరు: హెలికాప్టర్ రిసర్చి & డెవలప్‌మెంటు ఎస్టాబ్లిష్‌మెంటు, మద్రాసు. జీతము: రు. 335—425. వయస్సు: 18—35 యేండ్లు. అర్హతలు: కమర్షియల్ ఆర్టిస్టుగా గుర్తింపబడిన డిప్లమా మరియు సైంటిఫిక్ మరియు టెక్నికల్ ఆర్ట్ / ఫోటోగ్రఫీయందు ఆర్టిస్టుగా / ఫోటోగ్రాఫరుగా అనుభవము.

7. ఆర్టిస్ట్— కమ్— ఫోటోగ్రాఫర్— ఒకరు. ఆర్మమెంట్ రిసర్చి & డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్, పూనా. జీతము: రు. 335—425. వయస్సు: 18—35 యేండ్లు. అర్హతలు: కమర్షియల్ ఆర్టిస్టుగా గుర్తింపబడిన డిప్లమా, సైంటిఫిక్ మరియు టెక్నికల్ ఆర్ట్ / ఫోటోగ్రఫీయందు మూడు యేండ్ల అనుభవము.

8. సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్—ఒకరు. జీతము: రు. 325—575. వయస్సు: 35 యేండ్లు. అర్హతలు: (i) ఇంజనీరింగ్/మేథమేటిక్స్/స్టాటిస్టిక్స్‌నందు డిగ్రీ. (ii) ఫోర్ ట్రాన్ V ప్రోగ్రామింగ్ (టెయునింగ్ కంప్యూటర్ (iii) మేథమేటికల్ ప్రోగ్రామింగు నందు ఒకటి లేక రెండు యేండ్ల అనుభవము. కోరదగినది: పిఆర్‌టి / సి పి ఎం. విధానము పందు పరిచయము.

9. జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్స్ కార్టోగ్రాఫర్—ఇద్దరు: (ఒకటి పెడ్యూల్డు తెగలవారికి). జీతము: రు. 210—425. అర్హతలు: (1) కార్టోగ్రఫీ ఒక సబ్జక్టుగా జాగ్రఫీయందు 1 వ లేక 2 వ తరగతి బి. ఏ. డిగ్రీ. లేక జాగ్రఫీ యందు ఆనర్సు / మాస్టర్స్ డిగ్రీ. (ii) సర్వే పనులకై మ్యాపులను వివరించుటలో అనుభవము.

10. జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్సు ఇద్దరు: (ఒకటి పెడ్యూల్డు కులములకు) జీతము: రు. 210—425. వయస్సు: 28 యేండ్లు లోపు. అర్హతలు: (1) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్‌నందు డిప్లమా / డిగ్రీ, (II) డిస్ట్రిబ్యూషన్ లేఅవుట్ ఇన్‌స్టలేషన్ పనులందు ఒక యేడాది అనుభవము

(నెం. 8 నుండి 10 వరకు గల వరుస నెంబర్లకు చెందిన ఉద్యోగములు ఆఫీస్ ఆఫ్ చీఫ్ ఆడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, న్యూఢిల్లీకి చెందినవి.

11. సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్: (లైబ్రేరియన్)— ఒకరు. (పెడ్యూల్డు కులములకు). డైరెక్టరేట్ ఆఫ్ ఎక్సెన్షన్, న్యూఢిల్లీ. జీతము: రు. 325—575. వయస్సు: 30 యేండ్లలోపు. అర్హతలు: ఇండియాలోని లేక విదేశములలోని గుర్తింపబడిన సంస్థ ద్వారా లిబ్రరీ సైన్సులో డిప్లమా లేక దానికి సమానము మరియు లైబ్రరీ సైన్సునందు డిప్లమా. (II) ఆరు సంవత్సరాల అనుభవము. కోరదగినది: ఆకౌంటెన్సీయందు డిప్లమా.

12. సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్లు తొమ్మిదిమంది— (పెడ్యూల్డు కులములకు రెండు మరియు పెడ్యూల్డు తెగలకు ఒకటి.) సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు, ఫరీదాబాద్. జీతము: రు. 325—475. వయస్సు 30 యేండ్ల లోపు. అర్హతలు: (I) గుర్తింపబడిన యూనివర్శిటీ / ఇన్‌స్టిట్యూషన్‌నుండి సివిల్ ఇంజనీరింగ్ డిగ్రీ (II) హైడ్రాలాజికల్ డేటా సేకరణ, ప్రాసెసింగు మరియు అనాలిసిస్‌నందు రెండు యేండ్ల అనుభవము.

13. సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు ఇద్దరు. ఒకటి హెడ్‌క్వార్టర్స్ రిసర్చి & డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్, న్యూఢిల్లీ మరియు మరొకటి ఫీల్డు లేబరేటరీ, ఓజీ పూరు. (అస్సామ్) నందు. జీతము రు. 325—575 వయస్సు: 18—35 యేండ్లు. అర్హతలు: ఫిజియాలజీ యందు మాస్టర్స్ డిగ్రీ లేక ఫిజియాలజీ ఒక సబ్జక్టుగా బి. ఎస్‌సి డిగ్రీ మరియు రిసర్చి లేక టీచింగ్ పనులందు నాలుగు యేండ్ల అనుభవము.

14. అసిస్టెంటు ఎన్సిక్లోపిడియా ఆఫీసరు— ఒకరు. డైరెక్టరేట్ ఆఫ్ ఎక్సెన్షన్ న్యూఢిల్లీ. జీతము: రు. 325—575. వయస్సు: 35 యేండ్లు. అర్హతలు: (1) గుర్తింపబడిన యూనివర్శిటీలో పట్టభద్రుడు, (II) గ్రామ మరియు పట్టణ ప్రాంతములందు ప్రదర్శనములు యేర్పాటు చేయుట యందు అనుభవము. (III) ప్రదర్శన సిబ్బందిని మరియు కూలీలను మేనేజి చేయుటలో అనుభవము. కోరదగినది: పబ్లిక్ రిలేషన్సు పనియందు లేక ఇన్‌వెస్టిగేషన్ పని యందు అనుభవము.

15. సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంటు — ఒకరు: రిసర్చి & డెవలప్‌మెంటు అర్గనైజేషన్, న్యూఢిల్లీ. జీతము: రు. 325—575. వయస్సు: 18—35 యేండ్లు. అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగ్ నందు డిగ్రీ మరియు లూ క్రింది పనులందు మూడు యేండ్ల అనుభవము. (i) డిజైన్, ఆపరేషన్, మరియు ఫైర్ ఇంజనుల మెయింటినెన్సు, క్రాస్ టెండర్లు, వివిధ రకములైన పంపులు వగైరా. (ii) డిజైన్ ఆపరేషన్ మరియు వివిధ రకములైన ఫాన్‌కు సంబంధించిన బ్రాంచిల మెయింటినెన్సు మెానిటర్స్ నాజిల్సు, క్లిప్లింగ్సు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్స్ వగైరా లేక మెకానికల్ ఇంజనీరింగు నందు డిప్లమా మరియు లూ క్రింది పనులలో యేడు యేండ్ల అనుభవము. (i) పేరుగల ఆటోమొబైల్ వర్క్‌షాపు నందు అనుభవము, (ii) వర్క్‌షాపు మెషీనరీ హాండ్లింగ్ చేయుటలో అనుభవము, (iii) పంపులు మరియు యింధనకు సంబంధించిన ఎక్విప్‌మెంటు యొక్క డిజైనింగ్, హాండ్లింగ్ మరియు మెయింటినెన్సు పనులందు అనుభవము.

16. సీనియర్ టెక్నికల్ అసిస్టెంటు (హైడ్రో మెటియోరాలజీ) ఒకరు: సెంట్రల్ గ్రౌండ్ వాటర్‌బోర్డు, ఫరీదాబాద్. జీతము: రు. 325—475. వయస్సు: 30 యేండ్లు. అర్హతలు: మెటియోరాలజీ / ఫిజిక్స్/అప్లయిడ్ ఫిజిక్స్ / మేథమేటిక్స్ / స్టాటిస్టిక్స్ / జియోఫిజిక్స్ నందు పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ. మెటియోరాలజీ పనులందు అనుభవము.

17. టెక్నికల్ అసిస్టెంట్(డైయింగ్) ఒకరు: (అభిలాషిన యెడల పెడ్యూల్డు కులములు/తెగలకు) జీతము: రు. 320—530. వయస్సు: 20—30 యేండ్లు. అర్హతలు: టెక్స్‌టయిల్ కెమిస్ట్రీ, డైయింగ్, మరియు యితర ప్రాసెసింగ్ పనులందు గుర్తింపబడిన టెక్నికల్ ఇన్‌స్టిట్యూషన్ నుండి పొందినట్టి డిగ్రీ / డిప్లమా: అభ్యర్థులు డిప్లమా హోల్డర్లు అయిన యెడల వారు మెట్రిక్యులేట్లుగా కూడా వుండవలెను. అభ్యర్థులు పంశపారంపర్యంగా అర్హతం పనులు చేస్తున్నవారుగా వుంటూ, యీ కేంద్రము స్థాపింపబడిన ప్రాంతమునందు యీ పని యందు చేర్పులవారి విషయములో సాంకేతికార్హతలు సడలింపబడగలవు. మరియు అభ్యర్థులు కాటన్, క్లిప్పు, రేయాన్, మరియు ఉన్ని వస్త్రములపై అద్దకమువేయు పనులందు పరిచయము వుండవలెను. ఈ వస్త్రములలో అధికభాగము అద్దకముగా హాండిల్ చేయుటలో మరియు నూలును కొద్దిలాట్లలో హాండిల్ చేయుటలోను కనీసము 5 యేండ్ల అనుభవము వుండవలెను. శాఖములలో అద్దకము పనులుతెలిసినఅభ్యర్థులకుప్రత్యేకతచూపబడును

18. అసిస్టెంట్ మేటర్—(గ్రేడ్ II— ఒకరు:(పెడ్యూల్డుకులములకు/తెగలకుచెందినవారు అభిలషిన యెడల). జీతము: రు. 200—380. వయస్సు: 30 యేండ్లలోపు. అర్హతలు: ఇండియాలోని లేక విదేశములలోని గుర్తింపబడిన సంస్థ ద్వారా ప్రింటింగ్‌నందు డిగ్రీ లేక డిప్లమా మరియు ప్రింటింగ్ నందు లేక హాండ్‌లూమ్/పవర్‌లూమ్ ఫ్యాక్టరీ కోరదగినది: ఏకాంటెన్సీయందు డిప్లమా.

27. సినిమా ప్రొజక్టర్ జనరేటర్—కలి—(డ్రైవర్ — ఒకరు: (పెడ్యూల్డు తెగలకు జనరల్ డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్, కలకత్తా. జీతము: రు. 210—425. వయస్సు: 25 యేండ్లు. అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక అందుకు సమానము. మోటారు మెకానిజమ్ వృత్తియందు పేరుగల ట్రెయినింగ్ ఎస్టాబ్లిష్‌మెంటునుండి సెన్సస్ ట్రేడ్ సర్టిఫికేట్ లేక ట్రెయినింగ్ మరియు దానితోపాటు లైట్ మరియు హెవీ వెహికల్సు నడుపుటలో మూడు యేండ్ల అనుభవము. లేక సెన్సస్ అప్రెంటిస్‌షిప్ ట్రెయినింగ్ సర్టిఫికేట్ లేక అప్రెంటిస్‌షిప్ ట్రెయినింగ్ సర్టిఫికేట్ లేక పేరుగల పరిశ్రమిక సంస్థయందు మెకానిక్ మోటారు వృత్తిలో మూడు యేండ్ల అనుభవము మరియు దానితో పాటుగా రెండుయేండ్ల డ్రైవింగ్ అనుభవము/లైట్ మరియు హెవీ వెహికల్సు నడుపుటకు సరియైన పర్మనెంటు డ్రైవింగ్ లైసెన్సు పొంది యుండవలెను.

28. టెక్నికల్ అసిస్టెంటు: (ఎడ్యుకేషన్)— ఒకరు (పెడ్యూల్డు కులములకు). ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసర్చి, న్యూఢిల్లీ. జీతము: రు. 210—425. వయస్సు: 20—24 యేండ్లు. అర్హతలు: వెటెరినరీ సైన్సు లేక అనిమల్ హజబెండరీ యందు. డిగ్రీ కోరదగినది. ఈ సబ్జక్టులందు మాస్టర్స్ డిగ్రీ లేక హెచ్చు డిగ్రీ పొందియుంటు లేక / మరియు వెటెరినరీ, అనిమల్ హజబెండరీ లేక డయరీయింగునకు చెందిన సబ్జక్టులలోదేనియందైన ననూ బోధనానుభవం.

29. సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు — ఇద్దరు. జీతము: రు. 325—575. వయస్సు: 18—35 యేండ్లు. అర్హతలు: (i) సైన్సునందు కనీసము రెండవ తరగతి డిగ్రీ, (ii) వెయిసీస్ నందు అడ్వాన్సుడ్ డిప్లమా, (iii) సైంటిఫిక్ / టెక్నికల్ లిటరేచర్ తర్జుమా యందు అనుభవము మరియు సైంటిఫిక్ / టెక్నికల్ రిపోర్టులు, బ్రోచర్స్ వగైరా ప్రచురణయందు అనుభవం. కోరదగినది: లైబ్రరీ సైన్సునందు డిప్లమా.

30. సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్: ఒకరు. జీతము: రు. 325—575. వయస్సు: 18—35 యేండ్లు. అర్హతలు (i) సైన్సునందు కనీసము II వ తరగతి డిగ్రీ, (ii) టెక్నికల్ లిటరేచరును హిందీ/ఉర్దూ/బెంగాలి నుండి తర్జుమా చేయుటలో నాలుగు యేండ్ల అనుభవము. కోరదగినవి: (1) లైబ్రరీ సైన్సునందు డిప్లమా (ii) సైంటిఫిక్ / టెక్నికల్ ఇన్‌ఫర్మేషన్ కంపైలేషను నందు మరియు రిపోర్టుల తయారు యందు అనుభవము.

(నెం. 29, మరియు 30 వరుస నెంబర్లకు చెందిన ఉద్యోగములు డిఫెన్స్ సైంటిఫిక్ ఇన్‌ఫర్మేషన్ & డాకుమెంటేషన్ సెంటర్, ఢిల్లీకి చెందినవి)

31. టిక్‌డల్స్— ఎనిమిది మంది — (రెండు పెడ్యూల్డు కులములకు, మరి రెండు పెడ్యూల్డు తెగలకు, ఒకటి మాజీ సర్వీస్‌మెన్‌కు) కలెక్టర్, సెంట్రల్ ఎక్సైజు & కస్టమ్స్, మధురై. జీతము: 210—290. వయస్సు: తేదీ 1—3—1972 నాటికి మెట్రిక్యులేట్ వెజల్ నందు ఐదుఏండ్లు పనిచేసిన అనుభవం యుండవలెను. (ii) సెంట్రల్ మరియు పవర్‌గల పడవలలో దేనియందైనా సైన్ స్వయముగా నడుపగల సామర్థ్యం వుండవలెను. (iii) ఆపరేషనల్ ప్రాంతములు మరియు పడవ ప్రయాణము నందలి ప్రమాదములు సంపూర్ణముగా తెలిసి యుండవలెను. లేక ఇన్‌లెండ్ వాటర్ II క్లాస్ సర్టిఫికేట్ ఆఫ్ కాంపిటెన్సీ పొంది పుంటూ, 5 యేండ్ల అనుభవము వుండవలెను. (iv) పడవ మెకానిజము తెలిసియుండవలెను.

32. డిస్ట్రిబ్యూషన్ అసిస్టెంటు— ఒకరు: డైరెక్టరేట్ ఆఫ్ అడ్వర్‌టైజింగ్ & విజువల్ పబ్లిసిటీ, న్యూఢిల్లీ. జీతము: రు. 210—530. వయస్సు: 23—30 యేండ్లు. అర్హతలు: (1) ఇంటర్మీడియెట్ / సీనియర్ కేంబ్రిడ్జి / హైయ్యర్ సెకండరీ / లేక అందుకు సమానము. (II) వార్తాపత్రికలు, పుస్తకములు, పోస్టర్లు, కరపత్రములు వగైరాలవంటి ప్రచార సాధనములను పంపిణీ చేయు పనులను నడుపుటలో మూడు యేండ్ల అనుభవము.

33. రిసెప్షనిస్ —ఒకరు: (ఎస్ఇస్ పర్మనెంట్ బ్యూరో, కలకత్తా. జీతము: రు. 210—380. వయస్సు: 25 యేండ్లు మరియు అంతకు లోపు. అర్హతలు: గుర్తింపబడిన యూనివర్శిటీనుండి డిగ్రీ. తక్కువ లోకజ్ఞానము. ఆకర్షణీయమైన రూపము. ఇంగ్లీషు మరియు హిందియందు దారాళముగా మాట్లాడగల నేర్పు. కోరదగినది: ఇండియన్‌లాంగ్వేజ్‌కల్చర్‌నందు పరిజ్ఞానము. ఇంగ్లీషు గాక మరొక విదేశీ భాషయందు పరిజ్ఞానము.

34. లైబ్రేరియన్ (గ్రేడ్II —ఒకరు: సెంట్రల్‌వాటర్ అండ్ పవర్ రిసర్చి స్టేషన్ పూనా. జీతము: రు. 210—425. వయస్సు 18—30యేండ్లు. అర్హతలు: (1) సైన్సు నందు డిగ్రీ లేక అందుకు సమానము. మరియు లైబ్రరీ సైన్సునందు డిప్లమా (II) ఆరు పనియందు రెండుయేండ్ల అనుభవము.

davp 591(1)/72

---

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము**
**రహదార్లు మరియు భవనముల శాఖ**
**చిట్ టెండరు నోటీసు**
**నెం. 30/ఏ8/71 కు పత్రిక తేది 4—4—72**

యీ క్రింద కనపరచిన కంట్రాక్టు పనులకు గాను సీలుచేసిన టెండర్లు తీసికొనుటకు గాను నిర్ణయింపబడిన తేది 18—4—72 బదులుగా తే24—5—72కి పొడిగింపబడినది.

టెండరు ఫారముల కొరకు దరఖాస్తులను తీసికొను ఆఖరుతేదీయు, టెండరు ఫారములను ఇచ్చుటకు నిర్ణయింపబడిన ఆఖరు తేదీలను గూడ పొడిగింపబడినవి. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు 9—5—72 వరకు తీసికొనబడును. టెండరు ఫారములను తే12—5—72నుండి తేది20—5—72 వరకు యివ్వబడును.

మిగిలిన షరతులన్నియు యథావిధిగా వుండును.

కడప సుగమంపి పల్లెరోడ్డుపై కి. మీ. 21 (మైలు 13) లోని పాపాఘ్ని నదిపైన బిడ్జి కట్టుట.

(ప్రత్యామ్నాయ డిజైనులు పరిశీలింపబడును.)

(సం) టి. శ్రీనివాస మూర్తి
సూపరింటెండింగు యింజనీరు,
రహదార్లు, భవనములుశాఖ కడప.

---

**ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా**
**రీజనల్ ఆఫీసు**
10—2—2, ఏ. సి. గార్డ్సు,
**హైదరాబాద్—4.**
**నెం. E 25 (32)72 Contr**
**తేది 7—4—72.**

1972 ఆగస్టు 4 వ తేదీ నుండి రెండు యేండ్లకాలము కృష్ణా కెనాల్ (గుంటూరు) పండు మరియు దానికి చుట్టుప్రక్కల ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి గిడ్డంగులకుండి ఆహారధాన్యములను బండ్లనుండి క్రిందికి దింపుటబండ్లకు కెక్కించుట మరియు రవాణా చేయుట మొదలైన పనులకై కంట్రాక్టర్లను నియమించుటకుగాను, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తరపున సీనియర్ రీజనల్ మేనేజరు, హైదరాబాద్ వారిచే సీల్డు టెండర్లు దాఖలు చేయగోరడమైనది.

టెండర్లు (యితరులకు మార్పు చేయరాదు) నిర్ణీత ఫారములోనే పంపవలెను. సదరు ఫారముల సెట్టు ఒకటికి రు. 15/— (పదునైదు రూపాయలు మాత్రం) (తిరుగు జమరాదు) చెల్లించి, పొంది, సీనియర్ రీజనల్ మేనేజరు, ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారికి తే 8 మే 1972 నాడు సా. 3 గంటలలోగా చేరునట్లు పంపవలెను. టెండర్లు 8 మే 1972 సా. 4 గంటలకు బోనల్‌ఆఫీసునందు తెరవబడును. ప్రతిటెండరు వెంట రు. 2,000 (రెండు వేల రూపాయలు మాత్రము) డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో, సీనియర్ రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారికి చెల్లించ బడునట్లు, యే షెడ్యూల్డు బ్యాంకు నుండి గాని పొందవలెను. ఎర్నెస్టు సొమ్ము జతపర్చి పంపని టెండర్లు మరియు షరతులలో కూడిన టెండర్లు నిరాకరింపబడును. విజయము పొందిన టెండరరు సెక్యూరిటీ క్రింద రు. 6,000 (ఆరువేల రూపాయలుమాత్రము) చెల్లించవలెను. ఈసొమ్ములో 50% ను, టెండరు ఆమోదింపు బడినట్లు వార్త తెలిసిన ఒక వారం లోపుగానే లంప్‌సమ్‌గా చెల్లించి మిగిలిన (పగభాగమైన) 50% ను కాంట్రాక్టునకు సంబంధించి, ఆమోదింపబడిన ప్రతియొక్క బిల్లులోనికి 5% వంతున తగ్గించుకొనుట ద్వారాను జమ పట్టవచ్చును.

టెండరు పెట్టదలచువారు యీ డిపోకు పోయి, తమ లాభదృష్ట్యా, యివ్వబడుగల లోపలికాగు మరియు ఆకలోడింగ్ పాయింట్లు యందు యిటువంటగుల పనులను గమనించిగోరడమైనది. టెండరు ఫారములు అమ్మకమునకు తేది 20 ఏప్రిల్ 1972 నుండి తేది 6 మే 1972 వరకు ఉ.10 గంటలు మరియు 5గంటల మధ్య సీనియర్ రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ వారి మండి మరియు డిస్ట్రిక్టు మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విజయవాడ వారినుండి పొంద వచ్చును.

టెండరు ఫారములకు దరఖాస్తులు తే 6 మే 1972 దాటిన తరవాత అందుకొనబడవు. టెండరు పెట్టగోరువారందరు అలా టెండర్లను తగినంత ముందుగా పొంది, అలా కంట్రాక్టునకు సంబంధించిన షరతులు మరియు నిబంధనలను చక్కగా పరిశీలించుట కోరదగినదై వున్నది.

**సీనియర్ రీజనల్ మేనేజరు.**

---

WANTED

United Mosaics- 26-9-13 Ramarao St, GandhiNagar, Vijayawada3 Invite applicationsfrom smart and dynamic girl for the post of (1) Office Assistant. Qualifications: S.S.L.C with Lower type writing knowledge with fluency in local language & English. Applicationsshouldattach a recent passport size photograph along with applications and should reach on or before 28.4.72 remunerations according to qualification&experience

---

**కావలియును**

మాకు కమ్మర్షియల్ లైసెన్సులో మంచి అనుభవముగల స్టెనోగ్రాఫరున్నూ, ట్రావెలింగు సేల్సుమన్ యున్నూ కావలయును. జీతము గత సర్వీసు, అనుభవము, క్వాలిఫికేషనుల ననుసరించి నిర్ణయించబడును.

Apply and Contact in Person
The Eswar Trading Co,
P. B. No 80,
Convent Street, Vijayawada-1.

---

**ఏలూరుపాడు పంచాయితీ**
**టెండరు నోటీసు**

పశ్చిమ గోదావరిజిల్లా, భీమవరం తాలూకా ఏలూరుపాడు గ్రామపంచాయితీకి ఈ దిగువ నుదహరించిన ఎలక్ట్రిసిటీ సామానులు, స్టేషనరీ 1972—73 సంవత్సరమునకు సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు 25.4.1972 సంవత్సరం సాయంకాలము 3—30 గంటల వరకు పంచాయితీ కార్యనిర్వాహణాధికారి గారిచేగాని, లేదావారి అనుమతి పొందిన వారిచేగాని తీసుకొనబడును మరియు వచ్చిన టెండర్లు అదే రోజు సాయంకాలము 4 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరువబడును. డిపాజిట్టు పంచాయితీ ఆఫీసులో చెల్లించి రశీదు టెండరునకు జతపర్చవలయును. టెండరు షరతులు ఇతర విషయములు పంచాయితీ పనిచేయువేళలందు తెలుసుకొనవచ్చును. పంచాయితీ నిధులను అనుసరించి పేమెంటు ఇవ్వబడును.

1. 40 వాట్సు స్క్రూ టైపు బుల్బులు
2. 40 వాట్సు పిన్ను టైపు బల్బులు
3. ట్యూబులైట్లు 4అ. బారువి.

కట్టవలసిన డిపాజిట్టు రు. 50/—
స్టేషనరీ సామానులకు
కట్టవలసిన డిపాజిట్టు రు. 25/—

అల్లూరి అక్కిరాజు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
ఏలూరుపాడు.

---

**దక్షిణ రైల్వే**
**గుంతకల్లు డివిజన్**
**టెండరు నోటీసు నెం. 2/72**

1. ఈ క్రింద వివరించిన పనులకు సీలుచేసిన టెండర్లు తేది 5—5—1972 సా. 3 గంటల వరకు అందుకొనబడి అదే 5—5—1972వ తేదీన సా. 3—30 గంటలకు సదరు టెండర్లు తెరువబడును.

పని యొక్క పేరు: తేది 1—4—72 నుండియు మరియు ఇంకా31—3—73తేది వరకున్నూ (ప్రోగువబగల $\frac{1}{2}$"(అం) పరిమాణమున కంటే తక్కువలో నుండు సుసిబొగ్గు, బూడిద భరీదునుకు తీసి, యెత్తుకొని పోవుట

| సెక్షన్ | విస్తీర్ణం | ఎత్తివేసు సొమ్ము |
|---|---|---|
| 7. ఎర్రగుంట్ల(మినహా) నుండి వంగనూరు (మినహా) వరకు | | రు. 1000 |
| 9. గుంతకల్లు (మినహా) నుండి రాయచూరు(మినహా) వరకు | | 1000 |
| 10. రాయచూరు స్టేషన్ పాడుదులు | | 2000 |

2. ఒక్కొక్క సెక్షన్‌కు సంబంధించిన టెండరు ఫారము ఖరీదు రు. 5/— (తిరుగు జమరాదు). ఈ సొమ్ముకు డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికి గాని లేక దక్షిణ రైల్వే నూరి మరి యే స్టేషన్ మాస్టర్‌నకు గాని చెల్లించి, అందుకై పొందిన రశీదును టెండరు ఫారముల సప్లయికిగాను పంపబడు అభ్యర్థనకు జతపర్చి పంపవలెను.

3. టెండరు ఫారములు తేది4—5—72 మ. 12 గంటల వరకు జారీ చేయబడును.

4. డివిజనల్ పే మాస్టర్, దక్షిణరైల్వే, గుంతకల్లు వారి వద్ద ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్ చేయవలసిన కడపటి తేదీ మరియు వేళ: 4—5—1972 సా. 3 గంటలు.

**డివిజనల్ సూపరింటెండెంట్,**
(పర్చు)/ దక్షిణ రైల్వే, గుంతకల్లు.

---

**సత్తెనపల్లి గ్రామ పంచాయతి**
**టెండరు నోటీసు**
Roc. No. 116/72A5 dated 14—4—72

1972—73వ సంవత్సరము యిత్తెయిల్లి గ్రామ పంచాయితీకి కావలసిన స్టేషనరీ టైపింగు మరియు పబ్లిక్ హెల్తు ఆర్టికల్సు సప్లయి చేయుటకు గాను సీల్డు టెండర్లు 24—4—72 తేదీ సాయంత్రము నం. 4—00బు వరకు యీ దిగువ పంతకము చేసిన వారిచే గాని లేక వారి అనుమతిపొందిన వారిచేగాని స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రము నం. 4—30బుకు హాజరయిన టెండరు దార్లు సమక్షములో సీల్డు టెండర్లుతెరువబడును

| క్ర.సం. | వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1. | స్టేషనరీ సామానులు ..... | రు. 100—00 |
| 2. | టైపింగు ఆర్టికల్సు (ఆర్డినరీ మరియు ఎలక్ట్రిక్) .... | రు. 100—00 |
| 3. | పబ్లిక్ హెల్తు సామానులు .. | రు. 100—00 |

యితర విషయములు లగ్గేడు పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(సం.) వై. రామకృష్ణయ్య,
కార్యనిర్వహణాధికారి,
గ్రామపంచాయితీ, యిత్తెయిల్లి.

---

# ముఖ్యమంత్రిగా శ్రీ పి. వి సాధించదలచుకున్న రెండు లక్ష్యాలు

## ఢిల్లీ సన్మాన సభలో వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 : కాంగ్రెసు ఎన్నికల ప

## పశుసంవర్ధక విభాగం కృషి

### ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గం ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 18 : ఉత్తర వియత్నాం వ్యవసాయ ఉపమంత్రి శ్రీయుయిన్ బవ్లాంగ్ అధ్యక్షతనగల ప్రతినిధివర్గం. వారు నగరంలోని సీతారామ్‌బాగ్‌లో గల పశువీర్య నిలువ కేంద్రంను, మల్లేపల్లిలో గల పశు వైద్యక పరిశోధనా సంస్థను సందర్శించారు.

సీతారామ్‌బాగ్ కేంద్రం వద్ద ప్రతినిధి వర్గంవారికి డా. పి. డి. టి. డిప్యూటీ డైరెక్టరు డా. ఎం. ఎ. ఖాన్ స్వాగతం చెప్పారు. కేంద్రంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలు వివరించారు. కేంద్రంలో గల వివిధ రకములయిన గిత్తయిట్లు ప్రతినిధివర్గం వారు ఆసక్తి ప్రదర్శించారు.

వీర్యాన్ని నిలువచేయడం, నంపిణీ చేయడం వంటి కార్యక్రమంకట్లు కూడావారు ఆసక్తి ప్రదర్శించారు.

మల్లేపల్లిలోని పరిశోధనా సంస్థలో డిప్యూటీ డైరెక్టరు డా. అబ్దుల్ హమీద్‌ఖాన్ స్వాగతం చెప్పారు. వ్యాధుల పరిశోధనా విభాగాన్ని ఉత్పత్తి కార్యక్రమం విభాగాన్ని ప్రతినిధివర్గం వారికి చూపించారు.

వివిధ రకములయిన వ్యాధిని నిరోధక కార్యక్రమాలు, వ్యాధి గుర్తింపు పద్ధతులు వివరించారు. ఉత్పత్తి విభాగంలో ఉత్పత్తులు ప్రమాణీకరణ, లేబుటేరిలు గయానా పందులు వంటి వాటి పరిశీలనలను వివరించారు.

వేయిటీర్ల స్టెయిన్‌లెస్‌స్టీల్ టాంకులలో భారీఎత్తున వాక్సిన్ తయారీపట్ల వారు ఆసక్తి ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వం వారి టీజువో ఫుట్, మవుత్ పెప్పింగ్ కేంద్రాన్ని కూడా ప్రతినిధి వర్గం వారికి చూపించారు.

పశువ్ అధికారులను సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ అక్కడ జరుగుతున్న కృషిని ప్రశంసించారు. అనేక రంగాలలో భారత్‌స్వయం సమృద్ధిని సాధించినందుకు సంతోషం ఉపమంత్రి వ్యక్త పరచారు.

భారత్ ఉత్తర వియత్నాంకు అనేక రంగాలలో ఒకేరకమైన ఆదర్శాలు గలవని, సువ్యవస్థితమైన స్నేహ సంబంధను అభివృద్ధి పరచుకున్నాయన్నారు. అపార వ్యవసాయ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రతాపరెడ్డి పశు సంవర్ధక శాఖ డైరెక్టరు డా. బి. ఎ. పిరాజీలు ప్రతినిధి వర్గం వెంట ఉన్నారు.

ఉత్తర వియత్నాం వ్యవసాయ శాఖ ఉపమంత్రి శ్రీ ఎన్. చొంగ్ నాయకత్వాన 15వ తేదీన హైదరాబాద్ విచ్చేసిన ప్రతినిధివర్గమును రాష్ట్ర పంచాయతీరాజ్య మంత్రి శ్రీ హయగ్రీవాచారి బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం ఇచ్చారు.

# హనోయ్, హైఫాంగ్ నగరాల లోతట్టు ప్రాంతాల పైదాడులకు అమెరికా నిర్ణయం

## -వైట్‌హౌస్ ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 18 : ఉత్తర వియత్నాం రాజధాని హనోయ్, రేవు పట్టణం హైఫాంగ్‌ల శివార్లలోని లక్ష్యాలపై నేడు ఇప్పుడు అమెరికా విమానాలు బాంబులు వేస్తున్నవని ఇక హనోయ్, హైఫాంగ్ నగరాల లోతట్టు ప్రాంతాలపై కూడా బాంబులు కురిపించ వచ్చునని వైట్ హౌస్ ఇవాళ తెలియపరచింది.

హనోయ్, హైఫాంగ్ నగరాల లోతట్టు ప్రాంతాలపై బాంబులు వేయడానికి నిక్సన్ సమ్మతించారా అని అడుగగా వైట్ హౌస్ ప్రతినిధి రొనాల్డ్ జిగ్లర్ అవును అని సమాధాన మిచ్చారు.

ఆదివారంనాడు ఈ రెండు నగరాల శివారు ప్రాంతాలపై మాత్రమే బాంబులు వేసినట్లు అమెరికా సైనిక కార్యాలయం ప్రకటించింది.

11వ సమావాంతర రేఖ దాటి దక్షిణంగా ఉత్తర వియత్నాం దండయాత్ర ప్రారంభించడాన్ని శ్రీ జిగ్లర్ గర్హించారు. మామూలు దృష్టితో సమావేశంలో చర్చలద్వారా సమస్యను పరిష్కరించుకోవాలన్న ఉద్దేశ్యానికి పూర్తిగా ఇది విరుద్ధమని ఆయన అన్నారు.

బాంబింగ్‌జరపడం విషయంలో ఏ విధానాన్ని అనుసరించాలో న్నూరంగా అధ్యక్షుడు నిక్సన్ నిర్ణయించారనియలుతే ఖచ్చితంగా ఏయేలక్ష్యాలపై బాంబులు వేయాలో నిర్ణయించుకునే స్వేచ్ఛ సేనాధిపతులకు వదలివేయడమైనదని శ్రీ జిగ్లర్ వెల్లడించారు.

### వరుసగా రెండవరోజు బాంబులు

సైగాన్ ఏప్రిల్ 18:ఉత్తర వియత్నాం లోని లక్ష్యాలపై వరుసగా రెండవ రోజు అమెరికా విమానాలు భారీ ఎత్తున దాడులు కొనసాగించాయి.

దాడులు పూర్తి అయ్యేవరకు సమాచారం బయటపెట్టకూడదనే నియమం ప్రకారం ఏ యే లక్ష్యాలపై తమ విమానాలు బాంబులు వేశాయో అమెరికన్ సైనికాధికారులు వెల్లడించ లేదు.

మొన్న అమెరికన్ భారీ బాంబర్ విమానా ఉత్తర వియత్నాం రాజధాని హనోయికి చుట్టుప్రక్కల ఉన్న లక్ష్యాలపైనా, హైఫాంగ్ రేవు పట్టణం పైనా దాడులు జరిపాయి.

ఈ దాడులవల్ల హైఫాంగ్ రేవులో ఉన్వెత్తున లేచిన మంటలు 160 కిలోమీటర్ల దూరం వరకు కన్పించాయి.

నిన్న జరిగిన దాడులలో తాము మూడు మిగ్—21 విమానాలను కూల్చివేశామని, తమ విమానాలు రెండు నష్టమైనవని సైగాన్‌లోని అమెరికన్ సేనాధిపత్యం ప్రకటించింది. 8 ఇంజన్లు గల బి—52 విమానం సహా తాము 15 అమెరికన్ విమానాలను కూల్చివేసినట్లు ఉత్తర వియత్నాం ప్రకటించింది. చైనా సరిహద్దుకు 120 కిలోమీటర్ల దూరాన ప్రాంతంలో సైతం ఈ దాడులు జరపడాన్ని నిన్న ఉత్తర వియత్నాం తీవ్రంగా నిరసించింది. దరిమిలా పరిణామాలు అనుభవించవలసి ఉంటుంది సుమా అని అమెరికాను హెచ్చరించింది.

అమెరికా విమానాల దాడులవల్ల ఒకచోట ఒక ప్రాథమిక పాఠశాల, జూనియర్ హైస్కూలు పూర్తిగా ధ్వంసమైనాయని, సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు నివసించే భవనంలో 100 గదులు నేలమట్టమైనాయని, 'సెప్టెంబర్ 23' అనే ఇంజనీరింగ్ ఫ్యాక్టరీ కూడా శిథిలమైపోయిందని హనోయ్ ప్రకటించింది. ఈ దాడుల ఫలితంగా అనేకులు చనిపోయారు. వారిలో ఎక్కువ మంది స్త్రీలు, పిల్లలు అని పేర్కొన్నది. మరీ స్పెశాలిటీకుమించే దాడి ఉధృతం 9—10 గంటలకు జరిగింది. అమెరికన్ విమానాలు, దాడుల నుండి తప్పించుకొందామని నగరం వెలుపలికి రోడ్డు వెంబడి పోయే ప్రజలపై బాంబులు వేశాయి అని హనోయ్ తెలియపరిచింది.

# సప్తమ నౌకాదళానికి చెందిన రెండు నౌకలకు నష్టం

సైగాన్, ఏప్రిల్ 18: ఉత్తర వియత్నాం కోస్తాలో క్రితం వారం సైనిక చర్య సందర్భంగా సప్తమ నౌకాదళానికి చెందిన రెండు నౌకలకు నష్టం జరిగిందని అమెరికన్ సైనిక కార్యాలయం నేడు ప్రకటించింది. ఈ కార్యాలయ అధికారి ఒకరు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, చోదితాస్త్రాలు గల యుద్ధ నౌకల ఫ్రిగేట్, చోదితాస్త్రాలు గల డిస్ట్రాయర్ బుచ్‌నన్ అనే ఈ నౌకలకు దెబ్బ తగిలిందని చెప్పారు. వీటికి ఎక్కడ దెబ్బ తగిలిందీ, ఆ తగిలిన దెబ్బ ఎటువంటిది, ఇప్పుడు ఎక్కడ ఉన్నదీ వివరించలేదు.

# హనోయ్ పై బ్రిటన్ విమర్శ

## తిరిగి జెనీవామహాసభ ఏర్పాటుకు కృషి

లండన్, ఏప్రిల్ 18 : దక్షిణ వియత్నాంపై బాహాటంగా దండయాత్ర ప్రారంభించి, పోరాటాన్ని ఉధృతం చేయాలని ఉత్తర వియత్నాం నిర్ణయించుకోవడం నివారకరం అని బ్రిటన్ ప్రకటించింది. బ్రిటిష్ విదేశాంగశాఖ సహాయ మంత్రి శ్రీ టంలోన్ రాయల్ కామన్స్ సభలో ప్రశ్నలకు సమాధానమిస్తూ, 'అమెరికా సైన్యాలు ఉపసంహరణం అవుతున్న తరుణంలో ఉత్తర వియత్నాం గనుక సైనిక చర్యలను ఉధృతం చేయిస్తుంటే, అవసరమనుకున్నంత మేరకు అమెరికా తన విమానబలాన్ని ప్రయోగించి ప్రతిఘటిస్తుందని ఇదివరకే అధ్యక్షుడ నిక్సన్ స్పష్టంగా చెప్పినవారని తెలియజేశారు.

ఈ హెచ్చరికలను లక్ష్యపెట్టరాదని ఉత్తర వియత్నాం నిర్ణయించుకొన్నందున, అమెరికా సైనిక ఇక ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చునని ఆయన అన్నారు.

మాస్కోలోని బ్రిటిష్ రాయబారి సర్—జార్ కిల్లిక్ మంగళవారం సోవియెట్ విదేశాంగ మంత్రిని కలుసుకొని 1954 జెనీవా సమావేశకు తిరిగి ఏర్పాటుచేయాలని కోరగలరని శ్రీ ఆండ్రీ గ్రోమికో వెల్లడించారు. జెనీవా సమావేశకు బ్రిటన్, రష్యాలు సహాధ్యక్షులు.

## 'రష్యా నౌకలపై దాడిచేయలేదు'

### సోవియెట్ ఆక్షేపణకు అమెరికా జవాబు

వాషింగ్టన్, ఏప్రిల్ 18 : ఉత్తర వియత్నాంలో హైఫాంగ్ హార్బర్‌పై జరిగిన విమానదాడులలో, రష్యా నౌకలకేమైనా నష్టం జరిగి ఉంటే అందుకు విచారిస్తున్నామని అమెరికా ప్రభుత్వం, సోవియెట్ అధికారులకు సమాధానం ఇచ్చింది.

అయితే ఇప్పుడు దక్షిణ వియత్నాంపై ఉత్తర వియత్నాం ఈ దండయాత్ర ప్రారంభించడంలో సోవియెట్ యూనియన్ కూడా బాధ్యత వహించవలసి ఉందని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది.

మాస్కోలోని అమెరికన్ అధికారులు సోవియెట్ అధికారులకు అమెరికన్ సమాధానాన్ని అందజేశారు. సోవియెట్ ప్రభుత్వం, అమెరికా దుర్భుద్ధివల్ల తమ వాణిజ్య నౌకలు నాలుగు దెబ్బతిన్నవని అధికారులకు తెలిపింది. ఇతరు దేశాలను కూడా దెబ్బ కొట్టాలనే ఉద్దేశ్యంతో తమ విమానదాడులు జరుపలేదని, ఉత్తర వియత్నామీ విమాన విధ్వంసక క్షిపణి గోలాలవల్ల సోవియెట్ నౌకలకు నష్టం కలిగిం ఉండవచ్చునని అమెరికా సమాధానంలో పేర్కొన్నది.

## మే దినోత్సవంకు ప్రభుత్వం సెలవుఇవ్వాలి

### ఎన్ జి. వోలు సంఘం భర్తృవ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 18 : మే దిన్ని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. వోలు సంఘం వారు ప్రభుత్వాన్ని కోరారు.

పై ఉద్యోగులు సామాన్య కార్మికులు పరస్పరం స్నేహ సంబంధను పెంపొందించుకోవడాన్ని ప్రోత్సహించాలని కార్మిక మంత్రికి సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. మే మొదటి తేదీన సెలవు ప్రకటించడం పట్ల రాష్ట్రంలో పనిచేసే వారి మధ్య సుహృద్భావ సంబంధాలు పెంపొంద గలవన్నారు. స్థానిక క్రేడ్ యూనియన్ కార్యకర్తలతో మే దినోత్సవాలలో పాల్గొనవలసిందిగా సంఘ సభ్యులను కోరారు.

## ఖమ్మంజిల్లా మైనరు ఇరిగేషన్

### 16 పనులు పూర్తి

ఖమ్మం, ఏప్రిల్ 18 : ప్రత్యేక తెలంగాణ అభివృద్ధి కార్యక్రమం కింద ఖమ్మం జిల్లాలో రు 65.01 లక్షలు ఖర్చు అయి 36 మైనర్ ఇరిగేషన్ పనులు సాగుతున్నాయి.

1971—72లో రు 14.04 లక్షల ఖర్చుతో 16 పనులు పూర్తి అయినాయి.

5796 ఎకరాలకు స్థిరీకరణ జరుగడం, 2080 ఎకరాలకు కొత్త సౌకర్యం సమకూరడం జరిగింది. 1971—72లో రు. 16.44 లక్షల గ్రాంటు కేటాయించారు. పూర్తి మొత్తాన్ని ఖర్చు చేశారు.

ఈ పథకం కింద 1972 మార్చి ఆఖరుకు మరి 1175 ఎకరాలకు సౌకర్యం ఏర్పడుతుంది.

—:o:—

## బాపట్ల వ్యవసాయ కళాశాల పునఃప్రారంభం

హైదరాబాదు, ఏప్రిల్ 18 : బాపట్ల వ్యవసాయ కళాశాలను ఏప్రిల్ 24 సోమవారం తిరిగి ప్రారంభిస్తారని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియ జేస్తున్నారు. వాటి నుండి ఎం. ఎస్ సి. (వ్యవసాయం) తరగతులు జరుగుతాయి. మే మొదటి తారీఖు నుండి అండర్ గ్రాడ్యుయేట్ తరగతులు జరుగుతాయి.

## ధుమల సేకరణ

## కొనసాగింపు

## ంతిపర్గ రాజకీయ సంఘం ఆక్రమాలు:

## ప్రతిపక్షాల ఆరోపణ ప్రధాని ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: పశ్చిమ బెంగాల్‌లోను, కాశ్మీర్‌లోను అధికార కాంగ్రెస్‌కు అనుకూలంగా పలితాలు వచ్చేందుకు వీలైన రీతిని ఎన్నికలు నిర్వహించబడ్డాయని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ చేసిన ఆరోపణ గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి దేశీయ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ నిన్న చర్చించారు.

దేశీయ వ్యవహారాల శాఖ పార్లమెంటరీ సంప్రదింపుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, ఎన్నికల ప్రచారం కోసం పశ్చిమ బెంగాల్‌లోని ప్రతిజిల్లాకు తాము వెళ్లామని ప్రధాని చెప్పినట్లు తెలుస్తున్నది. తాము ప్రసంగించిన సభకు అసంఖ్యాకంగా ప్రజలు హాజరైనారని కాంగ్రెస్ విధానాలు కార్యక్రమాల పట్ల ప్రజల సుముఖత దీనివల్ల ఋజువవుతున్నదని ఆయన తెలిపారు.

పశ్చిమ బెంగాల్‌లోను, కాశ్మీర్‌లోను కూడా ఎన్నికల్లో విస్తృతంగా అక్రమాలు జరిగాయని శ్రీ నిరేన్‌ఘోష్ (మార్క్సిస్టు) ఆరోపించారు. అక్రమాలు జరిగినట్లు కాశ్మీర్‌లోని పెక్కు నియోజక వర్గాలనుంచి తెలియవచ్చిందని డాక్టర్ బాయ్‌ముహీద్ (జనసంఘం) అన్నారు.

ఎన్నికల్లో వోడి పోయినందువల్ల కలిగిన నిస్పృహ మార్క్సిస్టుల ఆరోపణలకు కారణమని కొందరు కాంగ్రెస్ సభ్యులు చెప్పినట్లు తెలుస్తున్నది.

దేశీయాంగ సహాయమంత్రి శ్రీ పంత్ సమాధానమిస్తూ పశ్చిమ బెంగాల్‌లో 1971 లోను 1972 లోను ఎన్నికలను నిర్వహించిన రిటర్నింగ్ ఆఫీసర్లు, వోటర్లరిజిస్ట్రార్ఆఫీసర్లు, యితర పోలింగ్ సిబ్బంది దాదాపు మారలేదని చెప్పినట్లు తెలియవచ్చింది. 1971 లో మార్క్సిస్టు పార్టీ, దాని మిత్ర పక్షాలు పెద్ద సంఖ్యలో గెలుపొందినప్పుడు అలాంటి జరగలేదని, ఈ ఏడాదే అలా జరిగినవని ఆయన అన్నారు. అయితే ఎన్నికల కమీషన్‌కు పది ఫిర్యాదులు మాత్రమే వచ్చాయని ఆయన పేర్కొన్నారు.

కాశ్మీర్‌లో వోటర్లు వోటు చేయలేక పోయారని ఫిర్యాదులు రాలేదని ఆయన అన్నారు. 12 శాసనసభా నియోజక వర్గాలకు చెందిన 17 పోలింగ్ కేంద్రాలలో బాలెట్ పెట్టెల విషయంలో అక్రమాలు జరిగినట్లు కొన్ని ఫిర్యాదులు వచ్చాయని, తిరిగి పోలింగ్‌కు ఉత్తర్వు చేయబడిందని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఆయన వివరించారు.

కాశ్మీర్‌లోను, పశ్చిమ బెంగాల్‌లోను కూడా భారీయెత్తున పోలింగ్ జరిగిందని కాశ్మీర్‌లో ఎన్నికలు న్యాయంగా జరిగినవన్న విషయాన్ని పలువురు ప్రతిపక్ష నాయకుల ప్రకటనలు ఋజువు చేస్తున్నవని ఆయన చెప్పారు.

శ్రీనగర్‌లోని 7 శాసన సభా స్థానాల్లో కాంగ్రెస్ కేవలం ఒక్క స్థానాన్ని గెలుచుకున్నదని ఒక సహాయ మంత్రి, ఒక ఉపమంత్రి వోడి పోయారని, యిది అక్రమ ఎన్నిక అనడానికి లేదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ ఎస్ బి. గిరి తెలంగాణా సమస్యను గురించి ప్రస్తావించగా తెలంగాణా అభివృద్ధికి యిప్పుడు యితోధిక శ్రద్ధ చూపబడుతున్నదని శ్రీ పంత్ తెల్పినట్లు తెలుస్తున్నది.

### స్వాతంత్ర్యయోధులకు పింఛను

ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి అమలులోనికి రానున్న స్వాతంత్ర్య యోధులకు పింఛన్ పథకంలో స్వాతంత్ర్య యోధుని "కుటుంబం" అనగా స్వాతంత్ర్య యోధుడుగా పరిగణించిన వ్యక్తి, భార్య, అవివాహిత కన్యారత్నాలు, తల్లి అని సమావేశంలో స్పష్టం చేయబడింది. తండ్రి జైలుకు వెళ్లడం లేదా మృతివీరుడు కావడం వల్ల కొడుకులు జీవితంలో స్థిరపడలేక పోయారని ఋజువయితే కొడుకులను కూడా కుటుంబంలో చేర్చడం జరగుతుంది. కుటుంబంలో ఒక్క సభ్యునికే పింఛన్ యివ్వబడుతుంది. మామూలుగా యిది ఆ వ్యక్తి జీవితకాలం లోనే యివ్వబడుతుంది. అవివాహిత కుమార్తె విషయంలో అది ఆమెకు వివాహం అయ్యే వరకే యివ్వబడుతుంది.

# శాన్‌ఫ్రాన్సిస్కోలో వియత్నాం యుద్ధ వ్యతిరేక ప్రదర్శ : 0 మంది అరెస్టు

శాన్‌ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 18 : ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబు దాడులు తిరిగి ప్రారంభించినందుకు వ్యతిరేకంగా నిన్న ఇక్కడ నిక్సన్ వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి.

దాదాపు 15 వందల మంది ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. వీరిలో కొందరు వియత్నాంగ్ పతాకాలను ఎగుర వేశారు.

బాంబుదాడులే నిక్సన్ శాంతిపథం అన్న నినాదాలు గల అట్టలను కొందరు చేపట్టారు.

ప్రదర్శనలు నగరంలోని ఫెడరల్ ప్రభుత్వ కార్యాలయ భవనం వద్దకు చేరగానే పోలీసులు 29 మందిని అరెస్టు చేశారు. ఇద్దరు ప్రదర్శకులను పోలీసులు ఇనుపముక్కతో గుద్దటంతో కొట్టారు. ప్రదర్శకులు సైనిక కార్యాలయాన్ని ఆక్రమించుకున్నారు. మరి కొందరు కాలినడకన వెళ్లిన ఒక కారును తగులబెట్టారు.

స్థానిక నౌకా—సైనిక కేంద్రం వద్ద 200 మంది ప్రదర్శన జరిపారు. వీరికి ఫాక్‌గాయకుడు జాన్‌బేజ్ నాయకత్వం వహించారు. ఇక్కడ 41 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

## కృష్ణాగర్‌లో కర్ఫ్యూ: దౌర్జన్య సంఘటనలలో ఒకరి మృతి

కృష్ణాగర్, ఏప్రిల్ 18 : ఒక వ్యక్తి మృతికి, 3 మంది గాయపడటానికి దారి తీసిన దౌర్జన్య సంఘటనలు గత 24 గంటలలో జరిగిన మీదట కృష్ణాగర్ మ్యునిసిపల్ ప్రాంతంలో నిన్న అర్ధరాత్రినుంచి నేటి ఉదయంవరకు, 18 గంటలపాటు కర్ఫ్యూ విధించారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 : నేపాల్‌ప్రధాని శ్రీ కీర్తినిధి బిస్టా నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని సకుటుంబుని గంటసేపు సమాలోచనలు జరిపారు.

## ఆంధ్రకు 8 రిగ్‌లు: కేంద్రంచే సరఫరా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 : ఆంధ్రప్రదేశ్‌లోని పలు పట్టణాలలో మంచినీటి సరఫరా పరిస్థితి మెరుగుకై గొట్టపు బావులు త్రవ్వడానికి 8 రిగ్‌లను సరఫరా చేయడానికి కేంద్ర అంగీకరించింది. కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్‌తోను, కార్యదర్శితోను రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ మాణిక్‌రావు జరిపిన చర్చల ఫలితంగా యీ నిర్ణయం జరిగింది.

రు. 40 లక్షల ఖర్చుతో మరో 8 రిగ్‌లు కొనాలని రాష్ట్ర ప్రభుత్వం ఇదివర నిర్ణయించింది.

ఈ 16 రిగ్‌లు రాష్ట్రానికి 10, 12 రోజులలో చేరతాయని శ్రీ మాణిక్‌రావు ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు.


...యం (REGD.)

...ము లో

డీలర్లు కావలెను

రాయచోటి తాలూకాలో మాత్రమే కమీషన్ పద్ధతిపై మా ప్రఖ్యాతి చెందిన మార్బుల్ విక్రయించుటకు కావలెను. సరియైన వ్యక్తులు లేదు అంతకు పైబడిన ఆర్డర్లు వాటి విలువము. డ్రాప్టులు యీ క్రింది అడ్రసు వారికి వ్రాయుడు.

మెసర్సు కరీమ్ బ్రదర్సు రాజమహేంద్రవరం (ఆంధ్ర)

పి. బి. నెం. 11

టెలీఫోను :—

...ద్యమార్తాండ మార్బుల్

గోల్డు

...: 4 to 8 p.m.

డిస్ట్రిబ్యూటింగ్ ఏ...

కా...

పట్టణములందు రు. 15,000 ...

ఏజెంట్లుగాను, గ్రామములందు రు. 2,... గాను గోల్డుస్టాట్, కిమ్మత్, లింకా, మరియు సాఫ్ట్ (డింక్) ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కర్నూలు, ఒంగోలు, మహబూబ్‌నగర్ జిల్లాల యందును మరియు రాయచూరు, బళ్లారి యందు మా డిస్ట్రిబ్యూటింగ్ ... నియమింపబడుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి. ఆసక్తి గల వారికి వ్రాయవచ్చును లేక స్వయముగా వచ్చి వారితో సంప్రదించగలరు.

డి రైరెక్టర్,

మెసర్స్ కర్నూలు బాటిలింగ్ కంపెనీ ప్రైవేట్ ...

కర్నూలు — 3. (ఆంధ్రప్రదేశ్)

వైద్యనిపుణుల రాక!

చర్మ రోగులు, ఆస్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధ వైద్యులు

Dr. R. V. రాజన్, R.M.P. (ind) S.M.P.

కింది కేంద్రాలకు ప్రతినెల వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, సవామేహం, ఆస్మా, దగ్గు, రొమ్ముకాయం నరము బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులుపుచ్చుకొనండి.

సంప్రదింపులు ఫీజు రు. 3/—సంప్రదించే వేళలు : ఉ. 8 నుండి సా. 4 వరకు

19 — ఖమ్మం—శేష్‌మహల్‌లాడ్ (మైసూర్‌కేఫ్ బస్సాయి దగ్గర.
20 — కాకినాడ—ఉడిపి లాడ్జ్, తిలక్‌వీధి.
21 — రాజమండ్రి—శాంతి నివాస్, మెయిన్‌రోడ్డు.
22 — తాడేపల్లిగూడెం—శాంతినివాస్, రైల్వేస్టేషన్ ఎదుట.
23 — విజయవాడ—మోడరన్‌కేఫ్, పోస్టాఫీసు చౌక్.
24 — గుంటూరు—ఉడిపి రిక్రియేషన్ భవన్, స్టేషన్‌రోడ్డు.
25 — నరసరావుపేట—శ్రీనివాస లాడ్జ్, అలూరా ఆఫీసు ఎదుట
26 — ఒంగోలు—హోటల్ అరిలాస్, మెయిన్‌రోడ్.
27 — నెల్లూరు—శ్రీ కోమలాడ్జ్, జి. జి. వీధి.
28 — తిరుపతి—హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ దగ్గర
29 — చిత్తూరు—ఎం. ఎస్. ఆర్. లాడ్జ్, పైరోడ్డు.
30 — మద్రాస్—ఉస్‌లాండ్స్ హోటల్, రాయపేట.

KARTHIKEYA VAIDYASALA
PALANI (Tamil Nadu)

రెమ్కోవారి గ్రెయిషా అందమైన రూపము కలది మాత్రమే కాదు.




వెల రూ 310.- (పన్నులు అదనము)

ఆకర్షణీయమై, సరసమైన ధర కలిగి గెయిషా అందమైన రూపము కల రేడియో మాత్రమే కాదు అని ఋజువు చేయుటకు చక్కగా పనిచేయును.

మనోహరంగా రూపొందించబడిన గెయిషా ట్రాన్సిస్టర్ ఎంతో ఖచ్చితంగా పనిచేయును. అన్ని ఫ్రీక్వెన్సీలను మీడియమ్ మరియు షార్ట్‌వేవ్ బ్యాండ్లలో సమర్థవంతంగా అందుకొని, చక్కగా స్పష్టముగా వినిపించగలదు.

గెయిషా 8-బ్యాండ్లు, 8 ట్రాన్సిస్టర్లు కలిగి, పేటెంట్ పైన వుంచుకో గల మోడల్. దీనిలో అంతర్నిర్మితమైన ఏరియల్ మరియు బ్యాటరీ ఎలిమినేటర్ కనెక్షన్లు వున్నవి.

రెమ్కో రేడియో & ఎలక్ట్రికల్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లి. సైదాపేట రోడ్, బెంగుళూరు-26.

రెమ్కో రేడియోలు — స్పష్టమైన శబ్దమునకు సాటి లేనివి.

బ్రాంచ్ ఆఫీసులు:
8-4 యూనిటీ బిల్డింగ్స్, అయోధ్యాపురాలా వడియార్ రోడ్, బెంగుళూరు-2.
మోహన్ మేన్షన్, 882, మౌంట్ రోడ్, మద్రాసు-6
19వ & 9 కార్నెల్ బిల్డింగ్స్, బెల్లరీ రోడ్, పంజాగుట్టా, హైదరాబాద్-3.
నెం. 5-9-201/2 చిరాగ్ అలీ లేన్, హైదరాబాద్.

మైసూరు, గోవా, కేరళ, తమిళనాడు, కర్నాటక మరియు పాండిచేరి డిస్ట్రిబ్యూటర్లు:
హెగెడె & కంపెనీ,
గుప్త మార్కెట్, కెంపెగౌడ రోడ్, బెంగుళూరు-9.
11 ఆర్కాట్ మేన్షన్, 86 మౌంట్ రోడ్, మద్రాసు-2.

కేరళ స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
పద్మ మీనాక్షి కంపెనీ
XXIII/874 మువాట్టా బాంక్ రోడ్, ఎర్నాకులం కొచ్చిన్-11. టెలిఫోన్ నెం. 31900
ఎలెక్ట్రానిక్స్ & ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్
పోస్టు బ్యాగ్ నెం. 99, పెట్టా, త్రివేంద్రం-1
టెలిఫోన్ నెం. 8951

SISTA'S-RR-577 TEL

# దాడుల కొనసాగింపు

## రోజర్స్ ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 18: ద
త్నంలో కమ్యూనిస్టుల దాడులు కొ
తలం ఉత్తర వియత్నాం పై బ
మింగ్ దాడులను అమెరికా క
టని పారిస్‌లో శాంతి చర్చలకు
అమెరికా విదేశాంగమంత్రి శ్రీ
యుక్కడ ప్రకటించారు.

అమెరికా విధాన నిర్ణయా
నికి వ్యవహార సంఘంలో
ఈ వారంలో జరిగిన చర్చ
విధాన నిర్ణయాలను సమర్థిం
వియత్నాంలో అణ్వాయుధ
ప్రయోగించబోదని అమెరికన్
తన దక్షిణ వియత్నాంలోని యు
లను తిరిగి పంపడం జరగదనీ రోజ
అయితే దక్షిణ వియత్నాంను
అమెరికా ఏవి వేయమన్నదో
చేయమన్నారో
చెప్పలేదు.

## హనోయ్ నిశిత విమర్శ

హనోయ్, ఏప్రిల్ 18
హైఫాంగ్‌లపై అమెరికా
బలగాన్ని ఉత్తర
ఖండించింది.
శ్రీ ఆ. పంపిణీ
వారం

## పోల నిక్సన్ యత్నాంపై బాంబింగ్

—:o:—

ర వియత్నాంపై అమెరికా
లు దాడులు చేయడం ఇదే
రంభం కాదు. ఇంతకు పూర్వం
శ్రీ జాన్సన్ అధ్యక్షుడుగా ఉన్న
కాలంలో కూడా ఇటువంటి
దాడులు — ఈ స్థాయిలో కాక
పోయినా—ఏదో ఒక స్థాయిలో జరి
గాయి. ఆ తర్వాత కూడా ఇండో
చైనా రాజ్యాలలో ఎక్కడో అక్కడ
కమ్యూనిస్టుల విజృంభణ అంటూ
హాస్య స్థావరాలంటూ ఈ
జరుగుతూనే ఉన్నాయి.
డో చైనా పరిస్థితి పరి
ణామవలన జరిగిందేమీ ఆట్టే
ము. అమెరికా విమానాలు
నుంచి జరుపుతూవస్తున్న
బాంబుల్లవే విజానికి ఉత్తర
యత్నాం నడుము విరిగిపోయి
వలసింది. అట్లా జరగలేదని
లో తిరిగి ఉత్తర వియత్నాం
రంభించి పాగిస్తున్న విజృం
భణవల్ల విదితం అవుతున్నది.
అట్టి ఈ విమానదాడుల మీద
ద్దగా ఆశపెట్టుకొని అమెరికా
హరించడంలో పెద్ద అర్థం
మీ లేదని ఈ చరిత్ర అంతా
దం చేస్తున్నది.
పూర్వం ఈ దాడులు మొద
లైనవి సాగించేవారు కమ్యూనిస్టు
క్రాంతిని అరికట్టడానికి అని అన్నీ
యవలసి వస్తున్నదని అమెరికా
రు చెబుతూఉండేవారు. ఇప్పుడు
ఈ వాదం పెద్దగా పనిచేసే స్థితి
లేదు. చైనాతో
సాధ్య కోసం అమెరికా పెట్టు
విధానంలో ఈ రకమైన
పరాన్నం అం పోయింది.
ఆ వాదాన్ని ఇప్పుడు పైకి
ప్రభంలేదు.
ప్పుడు అమెరికా ప్రారంభించిన
దాడులు-రష్యాకు ఒక సవాలు
గా కొందరు వ్యాఖ్యానిస్తు
ఈ వాదంలో ఉన్నపన
పట్టడం కష్టం. తక్కిన
విషయాలలో ఎట్లా ఉన్నా
చైనా రాజ్యాలు—ముఖ్యంగా
త్నం—వ్యవహారంలో రష్యా
లో ధోరణులు దాదాపు
గా ఉన్నట్లే కన్పిస్తున్నాయి
ఈ సవాలు వాదంలో
కన్పించదు. శ్రీ నిక్సన్‌తో
మంతనాలు రష్యాకు ఎట్లా
ముఖ్యమో, అమెరికాకు కూడా
తోడ్పడతాయి. ఇక్కడ ఏక దేశ స్థితి
పెట్టి పరిస్థితి పరిశీలన చేయ
డంలో లాభం కన్పించదు.
కనే అమెరికా ఇచ్చట
పనులు ఈ విషయంలో తగిన
నం ఏమిటో ఆలోచించవలసి
ఉంది. ఉత్తర వియత్నాం
వారు పారిస్‌లో మంతనాలను పునః
ప్రారంభిస్తే పార్టీ ఎం. ఎల్. ఏ. లు తమకు
రుద్ధరిద్దామని అంటున్నారు. వారి
వాదాన్ని ఫ్రెంచి ప్రభుత్వం కూడా
బలపరుస్తున్నట్టు కన్పిస్తున్నది.
ఫ్రెంచి ప్రభుత్వం అట్లా మద్దతు
ఇచ్చిందని ఫ్రాన్సుకు అమెరికా తన
అయిష్టాన్ని కూడా ఇటీవల ప్రద
ర్శించి ఉంది. కాని పశ్చిమ ఐరో
పాలో ఒకానొక ప్రధాన రాజ్యం ఈ
వ్యవహారాన్ని గురించి ఏ విధంగా
ఆలోచిస్తున్నదీ ఇంచుమూలంగా
వ్యక్తం అవుతుంది.

ఒక యుద్ధం ఇంతకాలం సాగ
డం, అపారమైన నష్టం జరిగి
పోతూ ఉండటం ఎవరికైనా కష్టం
గాను, హృదయ విదారకంగాను
ఉంటుంది. ఇందులో తప్పు ఎవరి
దన్నది ప్రశ్నించుకొని, ఆలోచనలు
చేసే కాలం కూడా దాటిపోయింది.
పైగా అమెరికాలో ఈ యుద్ధాల
అంటే ఒక రకమైన తీవ్ర
వైముఖ్యం కూడా ఏర్పడిపోయింది.
అందువల్లనే వియత్నాం వ్యవహా
రాన్ని అన్ని పక్షాలకు నచ్చే విధంగా
శాంతియుతంగా పరిష్కారం చేసు
కొనవలసిన ఆవశ్యకత పూర్వంకన్నా
తీవ్రమై కన్పిస్తున్నది. శాంతి
యుతమైన మంతనాలు పునః
ప్రారంభం కావాలంటే, ఇప్పుడు
సాగింపబడుతున్న విమానాలదాడులు
ఆగడం అవసరం. మరి అమెరికా
ప్రభుత్వ నాయకులు వానిని ఆ పే
ధోరణిలో ఉన్నట్లు కన్పించడం
లేదు. అందువల్ల ఈ సమస్య నూరీ
జటిలం అవుతున్నది. అది ఇంకా
జటిలం అయి, అమెరికా ఇటీవల
ప్రారంభించిన నూతన విదేశాంగ
విధాన పద్ధతులకు క్షతిరాక ముందే
ఈ వ్యవహారాన్ని గురించి అమెరికా
అధ్యక్షుడు, ఆయన సహాయకులు
కొత్త ఆలోచనలు చేయవలసిన
అవసరం కన్పిస్తున్నది.

# సోషలిస్టు పార్టీలో స్పష్టమైన చీలిక

## రాజనారాయణ్ వర్గంచే వేరే పార్టీ: తమదే అసలు పార్టీ అని ఇరువర్గాల వాదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 : సోషలిస్టు పార్టీలో మూడు వారాల నుంచీ కానవస్తున్న విభేదాలు నిన్న, మజీరామ్‌బాగ్రీని తాత్కాలిక కార్యదర్శిగా ఎన్నుకుని, రాజనారాయణ వర్గం తామే నిజమైన పార్టీ అని ప్రకటించు కొనటంతో, పార్టీలో చీలిక స్పష్టంగా ఏర్పడింది.

ఈ వర్గం నిన్న సమావేశమై, జాతీయ కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు సాగించినందుకు, సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధు దండవతేను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించి వేసింది.

శ్రీ మధుదండవతేపై యీ చర్య అవతలి వర్గం శ్రీ రాజనారాయణ్‌ను 6 నెలల పాటు పార్టీ నుంచి సస్పెండు చేసినందుకు ప్రతిచర్యగా జరిగింది.

పార్టీ నిర్వహణానికి వ్యతిరేకంగా, ఉత్తర ప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎన్నికలలో పోటీ చేసినందుకు మొన్న శ్రీ రాజనారాయణ్‌ను అవతలివర్గం వారు 6 నెలల పాటు సస్పెండు చేసి వున్నారు.

ఈ పరిణామం తక్షణ ప్రభావం ఒడిశా ఖరులపై పడింది. ఒడిశాలోని తమ సభ్యులకు రెండు వర్గాల వారు మెయ్యి కోసుకుంటూ అభినందింటిని ఏలా పేర్కొన్నారో ఎరుగనుకు తోచక తికమకపడుతూ ఉన్నారు. సంభవమైంది. 1969 లో కాంగ్రెసులో చీలిక ఏర్పడినప్పుడు, ఇటువంటి పరిస్థితే ఎదురయింది. విలేకరులు తాత్కాలికంగా, సోషలిస్టు పార్టీ (రాజనారాయణ్ వర్గం) దానికి పాత అసలు రాలతో ఎస్.సి (ఆర్)లని, మజీరాంబాబ్ (శ్రీ రాజనారాయణ్) ప్రధాన కార్యదర్శిగా ఉన్న పార్టీని పేర్కొన్నారు.

శ్రీ దండవతేను పార్టీ నుంచి తొలగించటం కార్యకర్తలు, శ్రీ తులసీదాస్ జాదవ్‌ను తొలగించటం కూడా, తమ పార్టీ బాధితులు కార్యవర్గం జారీ చేసింది, శ్రీ బాగ్రీ పేర్కొనటం తెలియ లేదు.

"కాంగ్రెసు అసలూ కాదు" చీలికలు పార్టీ నుంచి వెంటనే సస్పెండు చేయబడిన బహిష్కరించబడిన సోషలిస్టు ప్రముఖులు మాదేయు అనటం జరుగుతున్నది.

శ్రీ బాగ్రీ మాట్లాడుతూ నిన్నటి గొడవలో, శ్రీ రాజనారాయణ్, శ్రీ బిసుండరం పాలుపడ్డారు.

తమ పార్టీకి అధిక సంఖ్యాక సభ్యులు మద్దతు కలదనీ, రాజ్యసభలోని 7 గురు, సోషలిస్టు పార్టీ సభ్యులకు గాను నలుగురు, తమ పక్షమనీ, యు. పి. లోని మొత్తం 16 మంది ఎమ్మెల్యేలు తమ పక్షమనీ, ఇలా వంటి పరిస్థితే ఎదురయిందనీ.

మద్దతు నిస్తున్నారనీ ఇక పార్టీలోని సాధారణ సభ్యులు దాదాపు అంతా తమ వైపే అనీ ఆయన ప్రకటించు కొన్నారు.

## అరవింద విశ్వ విద్యాలయం

### ప్రధానికి, రాష్ట్రపతికి విజయవాడ పౌరుల విన్నపం

విజయవాడ, ఏప్రిల్ 18 : అరవింద విశ్వ విద్యాలయం నిర్మాణం చర్చించేందుకు ఢిల్లీలో 26వ తారీకు ఒక సమావేశం జరుగుతుందని, ఆ సందర్భంలో భారత ప్రధానికి, రాష్ట్రపతికి విజయవాడ పౌరులు తరఫున విశ్వ విద్యాలయం విజయవాడలో నెలకొల్పాలని కోరుతూ ఒక మెమొరాండం సమర్పించవలసినదని అపోహ కమిటీ అధ్యక్షులు శ్రీ టి. వి. ఎస్. మణి నిన్న యిక్కడ ప్రకటించారు.

మెమొరాండం స్వీకరించేందుకు భారత ప్రధాని, రాష్ట్రపతి అంగీకరించారని కూడా ఆయన వివరించారు. ఆ రోజు విజయవాడ పౌరుల తరఫున ఒక రాయబారవర్గం ఆ మెమొరాండంను సమర్పిస్తుందన్నారు.

రాయబారవర్గంలో విజయవాడ ప్రాంతం లోని పార్లమెంటు, రాజ్య సభ సభ్యులు శ్రీయులు సూరంపూడి అంజిరెడ్డి ప్రసాద్, కె. ఎల్. ఎన్. ప్రసాద్, కాట్రగడ్డ శ్రీనివాసరావు, కొమ్మూరి కృష్ణమూర్తి, కార్యదర్శి నారాయణ, డా: జె. ఎల్. రావు, అల్లూరి సత్యనారాయణరాజు గారలను చేర్చ వలసిందిగా శ్రీ టి. వి. ఎస్. మణి కోరారు.

# అపోలో—16 యాత్రికుల జీవిత విశేషాలు

# యంగ్, మాటింగ్లీ, డ్యూక్

వ్యోమగామి జాన్ డబ్ల్యు. యంగ్ 1965 మార్చిలో మొదటిసారి అంతరిక్ష యాత్రకు బయలుదేరి బోతున్న సమయంలో పత్రికల వారు ఆయనకు ఇబ్బంది కల్గించే ప్రశ్న ఒకటి అడిగారు.

ఆనాటి ఇద్దరు—వ్యోమగాముల యాత్రకు వర్జిల్ ఐ. గ్రిసమ్ కమాండరు. యంగ్ ఆయన సిబ్బందిలో ఒకే ఒక వ్యక్తి. అప్పటికే గ్రిసమ్‌కి మంచి అనుభవం వున్నది. పేరు ఎచ్చింది. ఆయన తన ప్రతిభత్తిని గురించి, అధికారాన్ని గురించి బహిరంగంగా చెప్పుకుంటూ ఉండేవారు. ఆయన సిబ్బంది లోని వాడుగా వెళ్ళటం గురించి మీకేమైనా సంకోచమా అని వారడిగారు.

అప్పటికి యంగ్ అంటే ఎవరికీ తెలియదు. బిడియస్తుడుగా వుండేవాడు పత్రికలవారు ఈయన తమ ప్రశ్నకు జవాబు ఇబ్బందిగా చెబుతాడని, తనకంటే పెద్ద వాడూ, అనుభవజ్ఞుడూ ఆయన గ్రిసమ్ అంటే తనకెంతో గౌరవమనీ చెబుతాడనుకొన్నారు.

కాని, ఆయన జవాబు వాళ్ళని ఆశ్చర్యంలో ముంచెత్తింది. నన్ను గెలిచేయాలి అని చూస్తున్నారా, మా అత్తగారితో నైనా సరే కలసి వెళ్తాను. వీటిలో పాల్గొనే అవకాశాన్ని ఎవరైనా ఎట్లా జార విడుచుకొంటారనుకుంటారు? అని మాటిగా జవాబిచ్చారు.

జాన్ యంగ్ ఈ అపోలో—16 యాత్రలో ఆయనతోపాటు పాల్గొనే తామస్ కె. మాటింగ్లి 11, చార్లెస్ ఎం. డ్యూక్ కూడా తరచు ఇటువంటి హాస్యంతో తమ శ్రోతల్ని చకితుల్ని చేస్తుంటారు. సాంకేతిక విషయాలు వివరిస్తూ, మధ్య మధ్య దానిలో హాస్యాన్ని రంగరించి చెబుతుంటారు. ఈ యాత్రలో వారిలో వారి సంభాషణలు క్రింద నుంచి ఈ యాత్రను నడిపించే వారితో వీరి సంభాషణలు విజ్ఞాన దాయకంగానే కాక వినోదాత్మకంగా కూడా ఉండే అవకాశం లేక పోలేదు.

## యంగ్

శ్రీ యంగ్ వీటిలో పాల్గొనే అని అన్నది జెమిని—3 అంతరిక్ష యాత్ర గురించి దానిలో ఈయన శ్రీ గ్రిసమ్‌తో కలసి మొదటి అమెరికన్ జంట వ్యోమ యాత్రచేశారు. నేలమీద గాలిలో నడిపినట్టే శతటాలను అంతరిక్షంలో కూడా మానవుడు కోరిన విధంగా నడిపించగలడని యాత్రతో వీరు నిరూపించారు.

ఆ యాత్రతో వారు మొదటి సారిగా తమ వ్యోమనౌకను ఒక కక్ష్యనుంచి వేరొక కక్ష్యలోకి మార్చి నడిపించారు. వారి ఆ నాటి ఆ సఫల ప్రయత్నం ఆ తరువాత నాలు గేళ్ళకు అమెరికన్లు చంద్రలోకానికి వెళ్ళి వచ్చిన యాత్రవరకు రకరకాల వ్యోమ యాత్రలకు దారి చూపింది.

ఇప్పుడు యంగ్ వయస్సు 41. అనుభవశాలి అగు అంతరిక్ష వీరులలో ఒకరు. అయిదవ మానవ చంద్రయాత్రకు మరిద్దరు అనుభవ రహిత వ్యోమగాములతో ఈయన నాయకత్వం వహిస్తున్నారు. ఆ ఇద్దరూ డ్యూక్, మాటింగ్లీల వయస్సు 36 ఏళ్ళు. ఈ ఇద్దరూ ఇదివరకెన్నడూ అంతరిక్షంలోకి వెళ్లినవారుకారు.

చంద్రగోళం మీద కాలిడిన మానవులలో యంగ్ తొమ్మిదవ వారు. డ్యూక్ పదవవ్యక్తి అవుతారు. కాగా, మాటింగ్లీ మాత్ర నౌకలో చంద్రగోళం చుట్టూ తిరుగుతూ ఉంటారు. మిగతా ఇద్దరూ చంద్రగోళం మీద పనులుచేసి తిరిగి వచ్చి ఆయనతో కలసి భూమికి దిగి వస్తారు.

నాలుగుసార్లు అంతరిక్ష యాత్రలు చేసిన వారిలో శ్రీ యంగ్ రెండవ వ్యక్తి అవుతారు. ఇదివరకు ఒక్క జేమ్సులావెల్ మాత్రం ఇట్లా నాల్గుసార్లు అంతరిక్ష యాత్రలు చేశారు. ఆయనెప్పుడూ చంద్రగోళం మీద దిగలేదు. ఇప్పుడాయన వ్యోమగామిగా విరమించి అంతరిక్ష యాత్రల కేంద్రం హూస్టన్‌లో ఒక అధికారిగా ఉంటున్నారు.

యంగ్ జెమిని—3 అంతరిక్ష యాత్ర గాక జెమిని—10 భూగోళ ప్రదక్షిణలకి (మూడు రోజుల) అంతరక్ష యాత్రకు నాయకత్వం వహించాడు. ఇది 1966 జూలైలో జరిగింది. దానిలో యంగ్, వ్యోమగామి మైకేల్ కాలిన్స్ కలసి మనుషులులేని మరొక వ్యోమ నౌకను అంతరిక్షంలో వెంటాడి పట్టుకునే ప్రయోగాలు చేశారు ఆ తరువాత జరిగిన చంద్రగోళ యాత్రలకు అదిచాలా అవసరమైనది.

ఆ తరువాత అపోలో—10 యాత్రతో యంగ్ మాతృ నౌకకు సారథ్యం వహించారు. 1969 మేనెలలో వీరి వ్యోమ నౌక చంద్రునికి సమీపంగా చంద్రుని చుట్టూ 31 సార్లు తిరిగి భూమికి దిగి వచ్చింది. ఆయాత్రకు తామస్ పి. శాఫర్ కమాండరు. శ్టాఫర్డ్ మరొక వ్యోమగామి. యూజిన్ సెర్నాన్ చిన్న నౌకలో చంద్రునికి 94 మైళ్ళ దగ్గర దాకా వెళ్లి తిరిగి వచ్చారు. అపోలో—11 తొలి చంద్ర యాత్రకు ఈ అపోలో—10 రిహార్సల్సవంటిది. ఆ తరువాత రెండు నెలలకు అపోలో—11 యాత్ర జరిగింది.

ఈ మూడేళ్ళలోనూ యంగ్ తెలివి తేటలూ, అంతరిక్ష యాత్రలపట్ల ఆయన శ్రద్ధాభక్తులు, చతురత ఆయనకు మంచి పేరు తెచ్చి పెట్టాయి.

యంగ్ తొలి అంతరిక్ష యాత్రమునుగిసి ఆయన, గ్రిసమ్ క్షేమంగా తిరిగి వచ్చినప్పుడు ప్రెసిడెంట్ జాన్సన్ వారిద్దరిని వైట్‌హౌస్‌కి పిలిచి అభినందించారు. యాత్ర ఎట్లా ఉంది అని ప్రెసిడెంట్ యంగ్‌ని అడిగినప్పుడు బాగుందండి, భలే ప్రయాణం. కాని కొంచెం కాలమే అని యంగ్ అన్నారు.

నౌకా దళంలో అంతమంచి ఉద్యోగం వదులుకొని వ్యోమగామిగా ఎందుకు చేరారని సహచరులు అడిగితే ప్రపంచంలో ఉత్తమమైన ఉద్యోగం కోసం నౌకాదళంలో ఉత్తమమైన ఉద్యోగాన్ని వదులుకున్నాను అని యంగ్ జవాబు. బుద్ధి బలం, దేహ బలం వినియోగించి చేసే పని అంటేనే నాకెప్పుడూ ఇష్టం. అదే చరుకు ధ్యేయం. ఇంతకంటే వివరించి చెప్పలేనంత నాకు కుదరదు అని అడుగుతారు.

యంగ్‌తో ఈ రకమైన ఉత్సాహం బాల్యంలోంచి కనిపించేది. 1930 నవంబరు 24 న తూర్పు కాస్ట్ ప్రాంతపట్టణం లో పుట్టారు. రెండేళ్ల నిండక ముందే ఈయన కుటుంబం అక్కడ నుంచి అర్కాండోకి తరలి వెళ్ళింది. యంగ్ బాల్యంలోనే విమానాల రాకెట్ల బొమ్మలు గీస్తుండేవాడని తండ్రి చెబుతుంటారు. యంగ్ పుట్టటానికి ఒక పెత్రమాస క్రితం. తొలి వ్యోమగాముల రేఖా చిత్రాలు తరచు గీస్తుంటారు.

అర్కాండో హైస్కూల్లో ఇతడి క్రమశిక్షణగా ఉండేవారు. స్కూలు పదవ పుస్తకంలో సంవత్సరం అధ్యయనాలు ఉత్తమ విద్యార్థిగా ఇతనిని ఎన్నిక చేసి స్కూలు ఉన్నత బహుమానం ఇచ్చి సత్కరించారు.

తరువాత అట్లాంటాలోని టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో చేరి అక్కడ కూడా అదేవిధంగా రాణించారు. అక్కడ ఆయన ఏరోనాటికల్ ఇంజనీరింగ్ బి. ఎస్. సి. డిగ్రీ తీసుకొన్నారు. అప్పట్లో ఒక చేనవి సెలవులలో ఆనాటి కేప్ కెనావెరల్ అంతరిక్ష నౌకాశ్రయంగా పనికివస్తుందేమో పరిశీలించటానికి వెళ్లిన ఒక బృందంతో కలసి ఈయన కూడా అక్కడికి వెళ్లాడు.

1952 లో పట్టభద్రుడైన తరువాత నౌకా దళంలో చేరి విమానాలు నడపడం నేర్చుకొన్నాడు. కొద్దికాలంపాటు కొరియాలో పని చేశాడు. తరువాత టెస్ట్ పైలట్ (కొత్త విమానాల పాటవ పరీక్షకుడు) గాను, చివరికి పాటవ పరీక్షల కార్యక్రమం మేనేజరుగాను పని చేశాడు. ఈ పరీక్షలను గురించిన సాంకేతిక నివేదికలు అద్భుతంగా తయారు చేస్తాడని ప్రతీతి.

1962లో కాలిఫోర్నియాలో పాయింట్ ముగూవద్ద ఎఫ్—4 బి నేవీ జెట్ విమానాన్ని నడపటంలో రెండు ప్రపంచ రికార్డులు సాధించాడు. 34.5 సెకండ్లలో 10,000 అడుగుల ఎత్తుకు ఒకసారి, 2.30 సెకండ్లలో 83,000 అడుగులుగల ఎత్తుకు మరొకసారీ తీసుకెళ్లాడు. విమానాల చరిత్రలో మరెవరూ ఇది సాధించలేదు.

అమెరికా జాతీయ అంతరిక్ష సంస్థ మొదట ఏడుగురినే వ్యోమగామి అభ్యర్థుల్ని తీసుకున్నది. తరువాత ఈ సంఖ్యను పెంచాలనుకున్నప్పుడు 255 మంది అభ్యర్థుల్ని పరీక్షించి 1962 సెప్టెంబరులో తొమ్మిది నిమంది చేర్చుకున్నది. వారిలో యంగ్ ఒకరు.

వ్యోమగాములందరి కుటుంబాలవలెనే యంగ్ కుటుంబం కూడా హూస్టన్ అంతరిక్ష యాత్రల కేంద్రం దగ్గర గల ప్రత్యేక కాలనీలో నివసిస్తున్నారు. ఈయనకు 14 ఏళ్ల కూతురూ, 13 ఏళ్ల కొడుకూ ఉన్నారు. ఇద్దరూ మొదటి భార్య సంతానం.

## శ్రీ వాల్టర్ ఫ్రాలిక్

## మాటింగ్లీ

యంగ్‌తో కలసి ఈ యాత్రలో పాల్గొంటున్న మాటింగ్లీ, డ్యూక్ 1966 ఏప్రిల్‌లో వ్యోమగామి అభ్యర్థులైనారు. అంతకుముందు వీరిద్దరూ కూడా విమానాలు నడపటంలో గొప్ప అనుభవం ఉన్నవారు. ఇది వరకు అపోలో యాత్రల సందర్భంలో వీరిద్దరూ వేరు వేరు సందర్భాలలో అంతరిక్షంలోని వ్యోమగాములతో భూతల కేంద్రం నుంచి సంభాషణలు జరిపే పనికి నియుక్తులైనారు. అప్పుడు వీరు మంచి హాస్యం జోడించి సంభాషణలు హుషారుగా జరిపారు. మాటింగ్లీ అపోలో—11 యాత్ర సందర్భంలోనూ, డ్యూక్ అపోలో—8 యాత్ర సందర్భంలోనూ తమనివేశారు. అపోలో 11 మొదటి మానవుని చంద్రలోక యాత్ర కాగా, అపోలో—8 మానవుడు మొదటిసారి వెళ్లి చంద్రునిచుట్టూ తిరిగి వచ్చినయాత్ర.

మాటింగ్లీ జీవితంలో ఎన్నో వైవిధ్యాలు, ధైర్యంగా ఎదుర్కొని విజయాలను సాధించిన వ్యక్తి.

ఈయన జననం 1936 మార్చి 17 న షికాగో (ఇలినాయ్) నగరంలో. మియామి (ఫ్లారిడా)లో ఎడిసన్ హైస్కూల్లో చదివారు. ఈయనకు అమెరికా నౌకా దళపు స్కాలర్‌షిప్ లభించింది. అయితే, ఆయన కోరికమేరకు మెసాచుసెట్స్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ నుంచి గాక, ఆలబామాలో ఉన్న ఆబర్న్ యూనివర్శిటీకి పంపించారు. అప్పటివరకు అటువంటి విశ్వవిద్యాలయం ఒకటి ఉన్నదని కూడా ఆయన విలేదు. అక్కడ 1958 లో ఏరోనాటికల్ ఇంజనీరింగులో బి. ఎస్. సి. డిగ్రీ పుచ్చుకొన్నాడు. ఆ వెంటనే, నేవీ పైలట్‌గా అప్లికేషన్ పెట్టారు. కాని ఆ ప్రయత్నం విఫలమైంది. నేవీ నౌకలమీద పని చేయమన్నారు. అయినా పైలట్‌కావాలన్న కోరిక మాత్రం ఆయనలో ఎన్నడూ సడలలేదు. చివరికి 1960 లో నేవీ పైలట్ అయినాడు. అప్పుడు కూడా జెట్ విమానాలలో పని చేస్తానంటే సూపర్సోనిక్ విమానాల మీద పని చేయమన్నారు.

ఆ తరువాత నేవీ టెస్ట్ పైలట్ కావాలనుకున్నాడు. కాని, అది కాదన్నారు. అయితే ఎట్లాగో అమెరికా విమానదళపు ఏరో స్పేస్ రీసర్చ్ పైలట్ స్కూల్లో, కాలిఫోర్నియా ప్రవేశం సంపాదించుకొన్నారు. అక్కడ సభ్యులైన అప్పుడే అధ్యయనంలోనూ చేరారు. అయితే అదే నెలలో వ్యోమగాముల అభ్యర్థిగా ఎంపికైనారు. కాని అతనికి పెద్ద ఆశాభంగం అనుకో వలసి వచ్చింది.

అపోలో—13 యాత్రలో పాల్గొనేముగ్గురిలో ఒకరుగా ఎన్నికైనాడు. కాగా యాత్ర (1970 ఏప్రిల్) ఇక మూడు రోజులకు ప్రారంభమవుతుందనగా ఆయనను తొలగించి మరొకరిని నియోగించారు. నిజానికి అందుకు కారణాలు అసాధారణమైనవి. అట్లా చివరి నిమిషంలో ఒకరిని మార్చిన అపూర్వ సంఘటన కూడా అదే.

అంతకు ఒక వారం రోజుల ముందునా మాటింగ్లీ ఒక మిత్రుని ఇంటికి వెళ్లాడు. ఆ తరువాత ఆ మిత్రుని కొడుకు జర్మన్ మీజిల్సు వచ్చాయి. మాటింగ్లీకి కూడా అంటువ్యాధి సోకి ఉండవచ్చునని అంతరిక్ష వైద్య శాస్త్రజ్ఞులు భయపడ్డారు.

అపోలో—13 యాత్ర పూర్తి కాకుండా మధ్యలో నుంచే వచ్చిన సమాచారం తెలిసిందే. అయితే, ఆ యాత్రలో పాల్గొన్న వ్యోమగాములు పలుమార్లు హూస్టన్ మిషన్ కంట్రోలు కేంద్రాన్ని హూస్టన్‌లో పూలు పూచాయా? అని అడుగుతూ వచ్చారు. రేడియో టెలివిజన్ శ్రోతలకు ఇదేమిటో అర్థం కాలేదు. మాటింగ్లీకి జర్మన్ మీజిల్సు నిజంగానే వచ్చాయా అని వారు అడుగుతూ వచ్చారన్నమాట. నిజానికి అది జరగనే లేదు. అప్పుడు వెళ్లి ఉంటే చంద్రలోకానికి వెళ్లిన తొలి బ్రహ్మచారి అయి ఉండేవాడు. కాని, ఇప్పుడు ఈయన ఒక ఇంటివాడయినాడు. ఎలిజబెత్ డేల్ అనే ఆమెను వివాహమాడాడు.

## చార్లెస్ డ్యూక్

యంగ్‌తోపాటు చంద్రుని మీద దిగనున్న చార్లెస్ డ్యూక్ 1935 అక్టోబరు 3 న చార్లోట్ ఉత్తర కెరోలిన లో సమ్మించాడు. సెంట్ పీటర్స్ బర్గ్ (ఫ్లారిడా) లోని ఎడ్మిరల్ పంగట్ అకాడమిలో స్కూలులో కెళ్లి పట్టగా ఉత్తీర్ణుడైనాడు. 1957 లో అమెరికన్ నేవీనల్ అకాడమీలో పైన్సు పట్టభద్రుడైనాడు. 1964 లో మేసచ్యుసెట్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ నుంచి ఏరోనాటిక్స్, యాస్ట్రోనాటిక్స్‌లో ఎం. ఎస్. సి. డిగ్రీ తీసుకున్నాడు.

అమెరికన్ విమాన దళంలో పని చేశాడు. మూడేళ్ళు జర్మనీలో ఈ పనిలో ఉన్నాడు. మాటింగ్లీలాగానే అమెరికన్ ఏర్‌ఫోర్స్ రిసర్చ్ పైలట్ స్కూలులో అధ్యాపకుడుగా పనిచేశాడు. అక్కడ ఉండగానే వారీగా గారు అధ్యక్షుడుగా ఎంపికైనాడు. 1969 లో మొదటి మానవ చంద్రలోక యాత్ర సందర్భంలో మాతృనౌక సారథి ఎడ్విన్ ఇ. ఆల్డ్రిన్‌తో రేడియో సంభాషణలు జరిపేపని డ్యూక్ నిర్వహించారు. అప్పుడు ఒక సందర్భంలో ఆల్డ్రిన్ తనకు సముద్రాలు తప్ప భూమి మీద నేల ఎక్కడా కనబడటంలేదని విస్మయిస్తాడు. అది గమనించిన డ్యూక్ ఒక చిన్న జోకు వేసి ఆయనను సంతృప్తి పరచాడు. హూస్టన్ మిషన్ కంట్రోలు కేంద్రంలో ఇన్నిన్ని అతి ఆధునిక పరికరాలున్నాయి గాని భూగోళాన్ని త్రిప్పగల సాధనాలేవీ లేవే అని అన్నాడు. ఆ తరువాత ఆల్డ్రిన్ మరి పిర్యాదులు చేయలేదు

డ్యూక్‌కి వివాహమయింది. ఇద్దరు కొడుకులున్నారు.

ఈ ముగ్గురి జీవితాలలో గొప్ప కోరిక ఈ యాత్రతో తీరుతుంది. ఇదివరకు ఎవరూ చేయనంత చిక్కు పనులు వీరి యాత్రతో చేయాలి.

# అన్‌లాక్‌పై 150 టన్నుల బాంబులు

సైగాన్, ఏప్రిల్ 18 : రాష్ట్ర రాజధాని నగరమైన అన్‌లాన్‌ను నలువైపులా ముట్టడిస్తున్న కమ్యూనిస్టు సైన్యాలపై క్రితం రాత్రి బి—52 భారీ బాంబర్ విమానాలు ఐదుతడవలు దాడిచేసి కనీసం 150 టన్నుల బాంబులనైనా ప్రయోగించి ఉంటాయని అమెరికన్ సైనిక కార్యాలయం నేడు ప్రకటించింది.

ఈ బాంబింగ్ దాడులలో రెండు రాజధాని నగరానికి మైలు దూరంలో జరిగిట్లు తెలిసింది. అంటే అక్కడపోరాటం జరుగుతున్నదన్నమాట. కమ్యూనిస్టు సైన్యాలను ఆదివారంనాడు నాలుగు మైళ్ళ వెనుకకు నెట్టివేసినట్లు లోగడ ప్రకటించారు. కాని యిప్పుడు పోరాటం మళ్ళీ నగరాన్ని సమీపించిందని యు. డి. ఐ. వార్తా సంస్థ తెలుపుతుంది.

అన్‌లాక్ నగరంలో ఇంటింటికీ పోరాటం సాగుతున్నట్లు సైనిక వర్గాల ద్వారా తెలియవచ్చింది.

సైగాన్‌కు 90 కిలో మీటర్ల దూరంలో వున్న అన్‌లాక్ నగరం పూర్తిగా తమ అధీనంలో ఉన్నట్లు దక్షిణ వియత్నాం సైనిక కార్యాలయం మూడు రోజులుగా చెప్పుకొంటున్నది. మరో వైపు హనోయ్ రేడియో ఇటీవల కూడా అన్‌లాక్ నగరాన్ని జాతీయ విమోచన సైన్యాలు ఉత్తర వియత్నాం సైన్యాలు వశపరచుకుని విముక్తి కలిగించాయని ప్రకటించింది. వారం లోజలుగా పత్రికా ప్రతినిధులు 113 హెలికాప్టరులో వెళ్ళనివ్వడం లేదు—అందువల్ల అన్‌లాక్‌లో పోరాటం ఎట్లా ఉన్నదీ చెప్పడం కష్టం. అన్‌లాక్ వెళ్ళడానికి సైగాన్ నుంచి 113 హైవే ఒక్కటే మార్గం.

—:o:—

## రైల్వేపెట్టెలో భీమడోలులో స్త్రీ ప్రసవం

విజయవాడ, ఏప్రిల్ 18 : 15వ తేదీన వాల్తేరు—విజయవాడ ప్యాసెంజరు రైలులో సామర్లకోట నుండి ఏలూరుకు మూడవ తరగతి పెట్టెలో ప్రయాణం చేస్తున్న శ్రీమతి నాగాలవల్లె పావరత్నం భీమడోలు రైల్వే స్టేషన్‌లో రైలు పెట్టెలోనే ప్రసవించి మగపిల్లవాణ్ణి కనిందని రైల్వే అండర్‌గార్డు శ్రీ జె. ఎస్. ఆర్. పరిమళరావు తెలియ చేస్తున్నారు.

తల్లి, పిల్లవాడు ఉభయులు క్షేమంగా ఉన్నారని, తాము, గార్డు శ్రీ ఎ. కె. నాయక్ లందరు కలసి కంపార్టుమెంటులోని యితర ప్రయాణికులను ప్రక్క పెట్టెలోకి మార్చి లుంజనుండి వేడినీరు తెచ్చి పాడు నీళ్ళు పోయించామని ఆయన వివరించారు. ఏలూరు రాగానే రైల్వే డాక్టరు శ్రీ ఎస్. రామారావు వచ్చి తల్లిని పిల్లవానిని రైల్వే ఆసుపత్రికి తీసుకుని వెళ్ళారని ఆయన వివరం చేశారు.

# భారత్-ఈజిప్టు స్నేహసంబంధాలు మెరుగుపడటం అనివార్యం

## డి. పి

# దాడుల కొనసాగింపు

## రోజర్స్ ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 18: దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టుల దాడులు కొనసాగినంత కాలం ఉత్తర వియత్నాం పై భారీ ఎత్తున బాంబింగ్ దాడులను అమెరికా కొనసాగిస్తుందని పారిస్‌లో శాంతి చర్చల్లో పాలుపంచుకొంటున్న అమెరికా విదేశాంగమంత్రి శ్రీ రోజర్స్ నిన్న ఉమ్మడి ప్రకటించారు.

అమెరికా విధాన నిర్ణయాలపై సెనెట్ విదేశ వ్యవహారాల సంఘంలో అత్యంత తీవ్ర స్థాయిలో నిన్న జరిగిన చర్చ సందర్భంగా ఈ విధాన నిర్ణయాలను సమర్థించారు.

వియత్నాంలో అణ్వాయుధాలను అమెరికా ఉపయోగించబోదని అమెరికన్ పదాతిదళాలను దక్షిణ వియత్నాంలోని యుద్ధ కేంద్రాలకు తరిగి పంపడం జరగదని రోజర్స్ చెప్పారు. అయితే దక్షిణ వియత్నాంను రక్షించడానికి అమెరికా ఏమి చేయనున్నదో తాము చెప్పబోమన్నారు.

### హనోయ్ నిశిత విమర్శ

హనోయ్, ఏప్రిల్ 18 : హనోయ్, హైఫాంగ్‌పై అమెరికా విమాన దాడులు జరపడాన్ని ఉత్తర వియత్నాం నిన్న నిశితంగా ఖండించింది.

# పోలండ్‌లో నిక్సన్ పర్యటన

## మాస్కోనుంచి స్వదేశం వెడుతూ

వాషింగ్టన్, ఏప్రిల్ 18 . సోవియెట్ అధినాయకులతో సంప్రదింపుల అనంతరం మాస్కో నుంచి అమెరికా అధ్యక్షుడు నిక్సన్ స్వదేశానికి వెడుతూ, పోలండ్‌లో మే 31, జూన్ 1 తేదీలలో ఆగి గౌరవ వైట్ హౌస్ నుంచి నిన్న ప్రకటన వెలువడింది.

పోలండ్ రాయబార శ్రీ విటార్డ్ జ్రా పోజెస్కీ అధ్యక్షుడు నిక్సన్‌కు యీ ఆహ్వానాన్ని అందజేశారు.

# భూమి గరిష్ఠ పరిమితికి ముఖ్యమంత్రులు అంగీకరించిన మినహాయింపులు : లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 : భూ కమతం గరిష్ఠ పరిమితుల నిర్ణయం విషయమై ముఖ్యమంత్రులు ఇక్కడ రెండు రోజులపాటు చర్చలు జరిపి కొన్ని మినహాయింపులను గురించి అంగీకారానికి వచ్చారని నిన్న లోక్‌సభలో కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ చెప్పారు.

ముఖ్యమంత్రుల సమావేశంలో మినహాయింపుల విషయంలో వ్యక్తమైన సమూహాభిప్రాయం యీ కింది విధంగా ఉన్నదని శ్రీ అహ్మద్ చెప్పారు.

(1) తేయాకు, కాఫీ, రబ్బర్, కోకో, యాలకుల తోటల విషయంలో మినహాయింపులు కొనసాగాలని అంగీకరించబడింది.

(2) భూదాన యజ్ఞం, సహకార బ్యాంకులు, జాతీయ బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలకు గల భూములపై మినహాయింపులు కొనసాగాలి. అలాగే వ్యవసాయేతర ఆవసరాల నిమిత్తం పారిశ్రామిక లేదా వాణిజ్య సంస్థల కింద గల భూములను పరిమితి శాసనం నుంచి మినహాయించాలి.

(3) సహకార వ్యవసాయ సంఘాల విషయంలో సంఘం సభ్యుని కమతం పరిమితిని మదింపు చేసేటప్పుడు ఆ సభ్యునికి గల ఇతర భూములతో బాటు సంఘంలో గల వాటా భూమిని కూడా పరిగణనలోకి తీసుకునే పద్ధతుపై సంఘాలకు మినహాయింపు యివ్వవచ్చు నని అంగీకరించబడింది.

(4) వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వ్యవసాయ కళాశాలలు, వ్యావసాయిక స్కూళ్లు, పరిశోధనా సంస్థల భూములను పరిమితి శాసనం నుంచి మినహాయించాలి.

(5) మత సంస్థలు, విద్యా సంస్థలు లేదా ధర్మ సంస్థల భూములను, సైనికులకిచ్చిన భూములను, పండ్ల తోటలను మినహాయించడం గురించి దీర్ఘ చర్చ జరిగింది.

మత సంస్థలు, విద్య లేదా ధర్మ సంస్థల విషయంలో నిజమైన ధర్మ సంస్థలకే ప్రత్యేక పరిగణన యివ్వ దగునని అంగీకరించబడింది. ఈ ధర్మ సంస్థల ఏర్పాటు లక్ష్యం దెబ్బ తినకుండా చూచేందుకుగాను వాటికి విమ్ము యిటీ యివ్వడంగాని, తగు యితర ఏర్పాటు చేయడంగాని చేయవచ్చు.

పాడు ప్రదర్శనకు సైనికుల కిచ్చిన భూముల విషయంలో స్వాతంత్ర్యానంతరం యివ్వబడిన వాటిని శాసనం పరిధి నుంచి మినహాయించాలి. స్వాతంత్ర్యానికి పూర్వం యివ్వబడిన వాట మినహాయింపును కొనసాగించడం గురించి పరిశీలన జరుగుతుంది.

పండ్ల తోటలు గల భూమికానికి మిగతా భూములున్నా లేక పోయినా పరిమితిని రెండు హెక్టార్ల మేరకు పెంచాలని, లేదా పండ్ల తోటలున్న భూమిని అంతటిని శాసనం పరిధి నుంచి మినహాయించాలని యిందులో ఏది తక్కువయితే దానిని పరిగణనలోకి తీసుకుని మినహాయింపు అమలు జరపాలని సమావేశం అభిప్రాయపడింది.

"పండ్ల తోటల విషయంలో పరిమితి అమలుకు తీవ్రమైన యిబ్బందులున్న రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వంతో విడిగా ఈ విషయమై చర్చలు జరుపుతాయి.

మిగతా మినహాయింపులన్నీ ఉపసంహరించాలని అంగీకరించబడిందని శ్రీ అహ్మద్ తెలిపారు.

## అమెరికాతో రహస్య చర్చలు : హనోయ్ సంసిద్ధత

### విమానదాడులు పాలని, వియత్నాం శాంతిచర్చలు తిరిగిప్రారంభించాలని షరతు

పారిస్, ఏప్రిల్ 18 : అమెరికా అధ్యక్షుడు నిక్సన్ విమాన దాడులు నిర్విరామంగా, వియత్నాం చర్చ సమావేశాలను తిరిగి ప్రారంభిస్తే శాంతి సాధనకు కొత్తగా రహస్య సంప్రదింపులు ప్రారంభించడానికి ఉత్తర వియత్నాం సిద్ధమని తెలిపింది.

ఉత్తర వియత్నాం తరపున శాంతి సంప్రదింపుల్లో పాల్గొన్న శ్రీ జువాన్ థుయా పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, శాంతి చర్చల్లో పాల్గొనే బృందం "ప్రత్యేక సలహాదారు" శ్రీ లేదుక్‌తో పాటు రెండు షరతులు ఆమోదింపబడిన వెంటనే విమానంలో పారిస్‌కు వస్తారని తెలియజేశారు. అమెరికా అధ్యక్షుని సలహాదారు శ్రీ కిసింగర్‌తో యిదివరలో శ్రీ లే డ్రైవేటు చర్చలు జరిపారు

దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టుల దాడికి ప్రతిగా తమ భూభాగంపై జరిగే వైమానిక, నౌకా దాడులను భూమిపై జరిగే దాడులను ఎదుర్కొనడానికి ఉత్తర వియత్నామీయులు సిద్ధంగా ఉన్నారని శ్రీ థుయా హెచ్చరించారు.

విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, లేదుక్‌తో యిప్పుడు హనోయ్‌లో ఉన్నారని ఆయన తెలియ జేశారు.

వియత్నాం సమావేశం తిరిగి పని ప్రారంభించగానే శ్రీ లే పారిస్‌కు వస్తారని శ్రీ థుయా తెలిపారు. ఉత్తర వియత్నాంపై యుద్ధాన్ని తీవ్రతరం చేసే చర్యలను అమెరికా ఆపకపోతే ప్రైవేటు సమావేశాలకు ప్రాతిపదిక ఉండదని శ్రీ థుయా చెప్పారు.

హనోయ్—వాషింగ్టన్ సంభాషణలు తిరిగి ప్రారంభమైతే అవసరమైన సహకారాలు సమకూర్చడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఫ్రెంచి ప్రభుత్వ వర్గాలవారు తెలిపారు.

( 5వ కాలం తరువాయి)

దేళ్లు అయినా మూడేళ్లలో శాంతియుత విప్లవానికి మనం అంతా సిద్ధం కావాలని ఆయన చెప్పారు.

శాసన సభ్యులు శ్రీయుతులు వై. సూర్యనారాయణ, కె. ప్రభాకరరావు, బి. మల్లికార్జున్‌రావు, కె. కృష్ణ మూర్తి హాజరయ్యారు. పి. సి. సి. అధ్యక్షునికి, కార్యదర్శికి, డి. సి. సి. అధ్యక్షునికి, శాసన సభ్యులకు వివిధ సంస్థల తరపున పూలమాలలు వేశారు.

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. గున్నేశ్వరరావు స్వాగతవచనం సమర్పించారు. శ్రీ డి. జోగారావు వందన సమర్పణ చేశారు.

# ఉత్తరవియత్నాంపై బాంబింగ్ విరమించి శాంతి చర్చలకు తిరిగి పూనుకోవాలి

## అమెరికాకు భారత్ విజ్ఞప్తి : సైనిక చర్యల వల్ల సమస్య పరిష్కారం కాదని స్వరన్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :

ఉత్తర వియత్నాంపై బాంబింగ్‌ను నిలిపివేసి, శాంతియుత పరిష్కారానికై పారిస్ చర్చలకు తిరిగి పూనుకోవలసినదిగా అమెరికాకు విదేశాంగమంత్రి శ్రీ స్వరన్‌సింగ్ నిన్న విజ్ఞప్తి చేశారు.

ఉత్తర వియత్నాం రాజధాని హనోయ్‌పై అమెరికా బాంబింగ్ తీవ్రం చేయడం పట్ల ఏర్పడిన పరిస్థితిపై లోక్‌సభలో జరిగిన ప్రత్యేక చర్చకు సమాధానమిస్తూ, ఈ పరిణామాలు అమెరికా యుద్ధ వ్యూహాన్ని విడనాడ గలదని ఆశిస్తున్నట్లు శ్రీ స్వరన్‌సింగ్ చెప్పారు.

మూడు గంటల పాటు జరిగిన ఈ చర్చలో అన్ని వర్గాల సభ్యులు వ్యక్తం చేసిన ఏకగ్రీవమైన అభిప్రాయంలో శ్రీ స్వరన్‌సింగ్ వివిధ సమస్యలు, కనీ వినీ ఎరుగని భారీఎత్తు బాంబింగ్—ముఖ్యంగా హనోయ్, హైఫాంగ్ వంటి నివాస ప్రాంతాలపై అమెరికా బి—52 బాంబర్లు గత కొన్ని రోజులుగా చేస్తున్న బాంబింగ్—పట్ల ప్రభుత్వం విచారిస్తున్నదన్నారు. అమెరికన్ బాంబింగ్ అత్యంత విచారకరమైన సంఘటన అన్నారు. దీనివల్ల శాంతియుతంగా సాగే సంప్రదింపుల భిన్నం కావడమే కాక, సంఘర్షణ పెద్దది కావచ్చునన్నారు.

చర్చలో పాల్గొన్న సభ్యులు అమెరికా చర్యలు నిశితంగా ఖండించారు. అణుబాంబును ఉపయోగిస్తే సంఘర్షణ మరింత పెరిగి, వివిధ యుద్ధానికి దారితీయవచ్చునన్న భయాందోళనలు వారు వ్యక్తంచేస్తూ, వియత్నాం నుంచి అమెరికా సేనల ఉపసంహరణకు ప్రపంచ దేశాల అభిప్రాయాన్ని సమీకరించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు. అమెరికా అంత భారీ ఎత్తు వినాశనానికి పూనుకోవడాన్ని అంతా ఖండించాలన్న విషయంలో అభిప్రాయ భేదం లేదన్నారు.

ఈ విషయాన్ని సమితిలో ప్రస్తావించి అన్ని దేశాలను ప్రస్తావించి ఈ ప్రమాదం నుంచి కాపాడుటకు గల సమితులను పేర్కొన్నారు. ఈ సంస్థ శాంతి రక్షణ సమస్త, అగ్రరాజ్యాలు పీటపై ఆధారపడి ఉన్నదనీ, ఉత్తర వియత్నాం సమితిలో సభ్యదేశంకాదనీ అన్నారు. తనకు సభ్యత్వం లేని వేదికపై ఈ సమస్యను ప్రస్తావించడం ఉత్తర వియత్నాంకే క్షేమం లేక పోవచ్చునన్నారు.

ఈ సంక్షోభాన్ని గురించి చర్చించేందుకు ఆసియా దేశాల సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న సూచనను శ్రీ స్వరన్‌సింగ్ నిరాకరించారు. ఈ సూచన చేసిన సభ్యుడు (శ్రీ ఎస్. ఎస్. మిశ్రా—సంస్థా కాం) ఆసియా దేశాల జాబితాను ప్రాస్తే, ఆయన ఉద్దేశించిన సమావేశం పిల్ల ప్రయోజనం ఉండదని ఆయన గుర్తించ గలరన్నారు.

భారతదేశం అధ్యక్షతను ఉన్న ఇండో చైనా అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని పటిష్ఠంగా మరి చేసేటట్లు చేయడమో లేక దానిని రద్దు చేయడమో మంచిదనీ సభ్యులు వేసిన వాదనను ప్రస్తావించి, ఈ సంఘం చేసే పని ఏదీ కనిపించక పోయినా అది కొనసాగాలని అంగీకరించ అన్ని పార్టీలూ కోరినట్లనా యన్నారు.

అంతర్జాతీయ వివాదాల పరిష్కారంలో బలప్రయోగం చేయరాదని నిక్సన్, చౌఎన్ లైల సంయుక్త ప్రకటనలో గల అంశాన్ని శ్రీ స్వరన్‌సింగ్ ప్రస్తావించి, ఈ ప్రకటన వెలువడిన కొద్ది వారాలలోనే ఇంత భారీ ఎత్తు బలప్రయోగానికి పూనుకోవడంవల్ల అమెరికా అధ్యక్షుడు యీ సూత్రానికి ఎంత కట్టుబడి ఉన్నారో స్పష్టం అవుతోందన్నారు.

వియత్నాం ప్రజల వీరోచిత పోరాటానికి సభ్యులతో పాటు మంత్రి కూడా జోహార్లు అర్పించారు. ధైర్యవంతులైన వియత్నాం ప్రజల స్వాతంత్ర్య పోరాటాన్ని అమెరికా బాంబింగ్ అణచి వేయలేదనీ, పైగా తాము మరింత దృఢనిశ్చయంతో సైనిక శక్తిని ఎదుర్కోనని, తమ లక్ష్య సాధనకు కృషి చేయగలరని శ్రీ స్వరన్‌సింగ్ అన్నారు.

సైనిక చర్యలు సమస్యకు సరైన పరిష్కారానికి, ప్రాణ నష్టానికి మాత్రమే తోడ్పడుతాయి కాని సమస్య పరిష్కారానికి తోడ్పడదని భారతదేశం విశ్వసిస్తున్నారు. శాంతియుతమైన సంప్రదింపుల ద్వారా రాజకీయ పరిష్కారాన్ని కనుగొనవలసి ఉంది. పారిస్ చర్చలు అమెరికా నికక్కువగా నాయిదావేయడం వల్ల ప్రభుత్వం నివారాన్ని ఆయన వ్యక్తం చేశారు.

దక్షిణవియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభావాన్ని గుర్తించాలని పలువురు సభ్యులు కోరారు.

శ్రీ స్వరన్‌సింగ్ సమాధానం ఘూ సమయంలో ఏది చేయాలనే నిర్ణయాన్ని తీసుకునే బాధ్యతను ప్రభుత్వానికి వదిలివేయవలసినదిగా సభ్యులను కోరారు.

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి గల పరిమితులను శ్రీ స్వరన్‌సింగ్ వివరిస్తూ, వియత్నాంలో ప్రస్తుతం ఏర్పడిన సమస్యను యీ సంఘం పరిశీలించదన్నారు. వియత్నాం ప్రజల పై అమెరికా దురాక్రమణ వల్ల ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందనీ, ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుందని జెనీవా సమావేశంలో పాల్గొన్న దేశాలు వూహించలేక పోయాయనీ అన్నారు.

ఉత్తరవియత్నాంలో వాణిజ్యం పై నిషేధం ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు. ఉత్తర వియత్నాంతో భారత దేశానికి వాణిజ్య ఒప్పందం ఉన్నదనీ దానిని గత అక్టోబరులో పునరుద్ధరించడం జరిగిందనీ ఆయనతెలిపారు.

## చేపలుపట్టే కేంద్రంగా బందరు అభివృద్ధి

### మంత్రి శ్రీ కృష్ణారావు హామీ

బందరు, ఏప్రిల్ 18 . బక్కింగ్‌హామ్ పడింపుల రూపాయిల వ్యయంతో తూర్పుతీరం వెంట 13 చేపలుపట్టే స్టేషనలను నిర్మాణం చేయడానికి పరిశీలన కార్యక్రమం ప్రారంభమైందని సాంఘిక సంక్షేమ పశు సంవర్ధక మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు చెప్పారు. బందరులో చేపలు పట్టే రేవు నెలకొల్పే ప్రతిపాదన కలదన్నారు. ఈ హార్బరుకు 50 లక్షల రూపాయలు ఖరు అవుతుంది. కేంద్ర సహాయం ఉంటుంది.

కృష్ణా జిల్లా వాణిజ్య మండలి తరపున శ్రీ ఎస్. శ్రీధరం సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానం చెబుతూ పై విషయం పేర్కొన్నారు. బందరును చేపలుపట్టే కేంద్రంగా అభివృద్ధి పరచడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

వేడరేవు విషయం ప్రస్తావిస్తూ కేటాయించిన ధనాన్ని ఖరు పెట్టడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు.

అక్కడ నుండి ఎగుమతి దిగుమతులను పెంపొందించవలసిందిగా వర్తకులకు విజ్ఞప్తి చేశారు. అయ్యే పరిశ్రమలకు ప్రోత్సాహం కలిగించేందుకు కూడా కోరారు. కార్యదర్శి శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి వందన సమర్పణ చేశారు.

సమా వి

## గోధుమల సేకరణ ధర కొనసాగింపు

### కేంద్రమంత్రిపర్వ రాజకీయ వ్యవహారాల సంఘం ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: గోధుమలు సంబంధించి ప్రస్తుతం గల కనీ ధర, సేకరణ ధర ప్రస్తుత సీజన్‌కు కొనసాగించాలని సుబ్రమణ్యంగారు సమావేశం చేసిన విషయము కేంద్ర మంత్రిమండలి రాజకీయ వ్యవహారాల సంఘం నిన్న ఆమోదించింది.

వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఆ తర్వాత నిర్ణయాన్ని లోక్‌సభలో ప్రకటించారు.

ప్రజాపంపిణీ నిమిత్తం అమ్ముడయ్యేదానికి సరిపోగా దిగుమతి చేసుకోవడం గురించి ఉప్పు మంత్రి శ్రీ నూనాసుబ్రమణియంగారు సమర్పించిన పత్రాన్ని రాజకీయ వ్యవహారాల సంఘం పరిశీలించినట్లు తెలుస్తున్నది.

ఇస్లామాబాద్‌లో భారత్— పాకిస్తాన్ మధ్య జరుగనున్న చర్చల సన్నాహాలను గురించి కూడా ప్రస్తావన వచ్చినట్లు విశ్వసించబడుతున్నది. అధ్యక్షుడు భుట్టో ఇకపై భారత్ సహకారంపై కొద్ది రోజుల్లో నిర్ణయం జరగగలదని అభిజ్ఞ వర్గాలవారి ద్వారా తెలుస్తున్నది.

—:o—

## తిరుపతిలో త్వరలో మ్యూజియం ఏర్పాటు

హైదరాబాద్, ఏప్రిల్ 18: తిరుపతి పట్టణంలో త్వరలో పురావస్తు మ్యూజియం ఏర్పాటు కానున్నది.

ఆంధ్రప్రదేశ్ పురావస్తు శాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. శ్యామరావు గత శనివారంనాడు యిక్కడ ఈ విషయం తెలియజేశారు.

# పాక్ తాత్కాలిక రాజ్యాంగం ముసాయిదా : అసెంబ్లీ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: పాకిస్తాన్‌తాత్కాలిక రాజ్యాంగం ముసాయిదాను జాతీయ శాసన సభ నిన్న ఆమోదించిందని పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

న్యాయశాఖామంత్రి శ్రీ మహమూద్‌అలీ ఖసూరీ నిన్న ఉదయం ఒక తీర్మాన రూపంలో ప్రవేశపెట్టిన వివిధ సవరణలు ఈ ముసాయిదాలో పొందుపరచబడ్డాయి.

సభ్యులిచ్చిన సహకారానికి త్వరగా తాత్కాలిక రాజ్యాంగం ఆమోదించినందుకు న్యాయశాఖ మంత్రి శ్రీ మహమూద్‌అలీఖసూరి కృతజ్ఞత తెలిపారు.

ఖస్రూడీ ముసాయిదా ఆమోదింపబడడంతో అధ్యక్షుడు శ్రీ భుట్టో ప్రకటించినమేరకు ఏప్రిల్ 21 న పైనిక శాసనం ఎత్తివేయబడుతుందని భావించబడుతున్నది.

తాత్కాలిక రాజ్యాంగం అధ్యక్ష పద్ధతి ప్రభుత్వంతో సమాన్య వ్యవస్థ ఏర్పాటుకు వీలు కల్పిస్తున్నది. రాష్ట్రాలలో ముఖ్యమంత్రి నాయకత్వాన మంత్రిమండలులు ఏర్పడుతాయి.

తాత్కాలిక రాజ్యాంగం ఏకగ్రీవంగా ఆమోదింపబడలేదని, రాజ్యాంగం ఆమోదింపబడినప్పుడు ప్రతిపక్ష సభ్యులు "మపునంగా ఉండి పోయారా"ని పాక్ రేడియో తెలిపింది.

వోటింగ్‌లో పాల్గొనరాదని తమ పార్టీ నిర్ణయించుకున్నదని ముస్లింలీగ్ (కౌన్సిల్) పార్లమెంటరీ నాయకుడు సర్దార్ షౌకత్ హయత్‌ఖాన్ ప్రకటించారు.

రాజ్యాంగంలో కొన్ని నిబంధనల విషయంలో తమకు అనుమానాలున్నవని, వాటిని తీర్చాలని తాము కోరుతున్నామని ఆయన అన్నారు. అయితే తాత్కాలిక రాజ్యాంగాన్ని ఆమోదించే తీర్మానాన్ని సభ ఆమోదించక పోతే పైనిక శాసనం కొనసాగుతుందని తమకు తెలుసునని ఆయన పేర్కొన్నారు. అందువల్ల తమ పార్టీ వోటింగ్‌లో పాల్గొనబోదని ఆయన తెలిపారు.

తదుపరి సమావేశం తేదీ నిర్ణయించకుండా శాసనసభ వాయిదా పడింది.

### శుక్రవారంనుంచి రాజ్యాంగం అమలు

అధికార సవరణలతో సహా తాత్కాలిక రాజ్యాంగం ముసాయిదాను శాసనసభ వోటింగుతో ఆమోదించిందని పాక్ రేడియో తెలిపింది.

తాత్కాలిక రాజ్యాంగం శుక్రవారం నుంచి అమలులోకి వస్తుందని, అధ్యక్షుడు శ్రీ భుట్టో యిదివరలో ప్రకటించిన ప్రకారం అదేరోజున పైనిక శాసనం ఎత్తివేయబడుతుందని న్యాయశాఖామంత్రి శ్రీ మహమూద్ అలీ ఖసూరీ ప్రకటించారు.

### సవరణలకు వ్యతిరేకంగా పీపుల్స్‌పార్టీ సభ్యుని వోటు

శ్రీ ఖసూరీ ప్రతిపాదించిన తీర్మానానికి వ్యతిరేకంగా పీపుల్స్ పార్టీ సభ్యుడు రాన్ ఖుర్షీద్ అలీఖాన్ వోటు చేశారు.

## చలసాని హత్యకేసులో మరో ఇద్దరి అరెస్టు

విజయవాడ, ఏప్రిల్ 18: చలసానివెంకట రత్నం హత్య కేసులో మరో యిద్దరినియుడు పోలీసు అధికారులు అరెస్టు చేశారు. వీరితో యిప్పుడు అరెస్టు అయిన వారి సంఖ్య 17.

పడ్రంగి తాటి గోపాలరావును వెనుక సాయంత్రం యిక్కడ పూర్ణానందంపేటలో అరెస్టు చేశారు. అతని కుడి చేతి రెండువేళ్ళ మీద కొద్దిపాటి కత్తిపోట్లు కూడా వున్నాయి. మరో వ్యక్తి పంచర్ల సాంబశివరావు. ఇతనిని నల్ల సాంబడు అని పిలుస్తారు. ఇతనిపాత్ర బ్రోకరు. మొన్నరాత్రి మైలవరం సరిహద్దులో అరెస్టు చేశారు. ఈ హత్య కేసులో మరో వ్యక్తిని అరెస్టు చేయవలసి వుంది.

# పి. వి. మంత్రివర్గ పతనానికి కుట్ర జరిగిన ఫలితమే ప్రముఖుల సస్పెన్షన్

## పి. సి. సి. అధ్యక్షుడు ఇస్మాయిల్ ప్రకటన: ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను వోడించడానికి పెద్ద ఎత్తున యత్నాలు జరిగినట్లు ఆరోపణ

(స్వకీయ విలేఖరి)

హైదరాబాద్, ఏప్రిల్ 18 : "శ్రీ నరసింహారావు మంత్రివర్గాన్ని పడగొట్టడానికి కుట్ర జరిగినట్లు బయటపడింది. ఇందుకోసం ఇటీవలి శాసనసభ ఎన్నికలలో కాంగ్రెసు అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా 175 గురు ఇండిపెండెంట్లను నిలబెట్టడం, కోటిన్నర రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఈ కుట్రలోని 34 గురు కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా వోటు చేశారు. దీని ఫలితంగా 14 మంది కాంగ్రెస్ నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేయవలసి వచ్చింది." అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ చెప్పారు.

శ్రీ ఇస్మాయిల్‌కు, పి. సి. సి. కార్యదర్శి శ్రీ ఎ. చక్రపాణికి, కాంగ్రెస్ శాసనసభ్యులకు సూర్యాపేట కాంగ్రెస్ సంఘం నిన్న ఉదయం సన్మానం చేసింది. ఈ సమావేశానికి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెసు అడ్‌హాక్ సంఘం అధ్యక్షుడు శ్రీ రేపాల్ల తిరుపతిరావు అధ్యక్షత వహించారు.

ఈ సన్మానానికి శ్రీ ఇస్మాయిల్ సమాధానం చెబుతూ, యావత్ విషయాన్ని కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ముందు ఉంచామనీ తెలంగాణ సస్పెన్షన్‌కే వారు గొడవ చేయడం ఎందుకనీ ప్రశ్నించారు. మన ప్రధానమంత్రి నిర్ణయించిన కాంగ్రెస్ విధానాల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించామనుకుంటే, వారు తమ వాదనను అధిష్ఠాన వర్గానికి వివరించవచ్చునన్నారు. ఏది ఏమైనా క్రమ శిక్షణను అమలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి పదవి నుంచి శ్రీ పి. వి. నరసింహారావును ఎవ్వరూ త్రోసివేయలేరన్నారు.

'గరీబీ హటావో' కార్యక్రమాన్ని శ్రీమతి ఇందిరాగాంధీ అమలు చేయడానికి ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు.

భూగరిష్ఠ పరిమితిని ప్రస్తావించి, ఐదుగురు సభ్యులు గల కుటుంబానికి పల్లపుభూమి అయితే 18 ఎకరాలు, మెట్ట భూమి అయితే 30 ఎకరాలు, బంజరుఅయితే 45 ఎకరాలు గరిష్ఠ పరిమితిగా ఉంచాలని నిర్ణయించడం జరిగిందని శ్రీ ఇస్మాయిల్ వెల్లడించారు. చిన్న పట్టణాలలో ఆస్తిపరిమితి రు. 3 లక్షలుగా ఉండగలదనీ, పారిశ్రామిక పట్టణాల పరిమాణాన్ని బట్టి యీ పరిమితి పెరుగుతుందనీ కూడా ఆయన చెప్పారు. భూస్వాములు వాస్తవికతలను గుర్తించి, అందుకు సర్దుకొనక పోతే, పత్రికాట్ల తెడద తప్పదని హెచ్చరించారు. సాంఘిక, ఆర్థిక వ్యవస్థలలో ప్రజలు త్వరితగతిని మార్పులు కోరుతున్నారనీ, అందువల్ల ప్రజాతిక వ్యవస్థ

(మిగతా 2 వ కాలంలో

Account Test (Andhra Pradesh) For Special & Departmental Tests, - Summaries & Previous Year's Questions / Answers available. Prospectus Free. Apply Account Test Institute Post Box No. 760, Madras-8.

అంత పట్టు పట్టినవాడు కట్నం తీసుకోకుండా ఎలా చేసికున్నాడు?
ఆ... ఏముంది ఫర్నిచరియం
బుక్ ఓ పెట్ తెచ్చిబ్బ

శ్రీ సూర్య ఆయుర్వేద నిలయం (REGD.)

ఆయుర్వేదములో గొప్ప పరిశోధన
పరిశోధకులు—వైద్యమార్తాండ
P. V. S. మూర్తి
మందులకు (బిళ్లలు) వత్తుము లేదు నలభై ఉచితము.
నడుస్తున్న కఠిన వ్యాధులకు సూర్యాస్ మందులు—పిఠాపురం (ఆంధ్ర)

ఏప్రియల్ నెలలో ప్రధాన వైద్యులు బ్రాంచీలకు వస్తున్నారు :—
20వ తేదీ : అనకాపల్లి బ్రాంచి : మెయిన్ రోడ్.
21వ తేదీ : విశాఖపట్నం : హోటల్ పూర్ణిలోనుండి వ్యాధిగ్రస్తులు సంప్రదించగలరు.
ఆస్థమా, పక్షవాతము, బల్ల, సాంఘవ్యాధి, పిడిక లక్షణం మూత్ర వ్యాధులు, బోధ, భగందరము, వివిధ చర్మముల మచ్చలు, మొటిమలు, ఎగుడులు, చర్మ వ్యాధులు, వివిధ రకముల మూత్రవ్యాధులు నిలబడు ఎక్కిళ్ళు వ్యాధులతో బాధపడు మన్న వారైనను సంప్రదించవచ్చును.
సంప్రదించువేళలు : ఉదయం : 8 to 12 గం. సాయంత్రం : 4 to 8 గం.

మైసూరు రాష్ట్రం లాటరీ ఫలితాలు

తేదీ 16-4-1972 న జరుపబడిన 33 వ డ్రా ఫలితములు

BUMPER PRIZE Rs. 5,00,000
Ticket No. "EU" 1556504
(common to all series)

"ER" SERIES
FIRST PRIZE: Rs. 1,00,000 1981394
SECOND PRIZE: Rs. 50,000 1061961
THIRD PRIZE: Rs. 10,000 1239335
FOURTH PRIZE: Rs. 5,000 1229309
FIFTH PRIZE: Rs. 1,000 (Number of prizes: Five) 1214515 1822009 1898185 1042795 1788537
SIXTH PRIZE: Rs. 500 (Number of prizes: Fifty) Each ticket ending with the last five digits 70415 02725 17725 33410 75484
SEVENTH PRIZE: Rs. 100 (Number of prizes: Five hundred) Each ticket ending with the last four digits 9391 3721 9503 3587 3361
EIGHTH PRIZE: Rs. 50 (Number of prizes: One thousand) Each ticket ending with the last three digits 215

"ES" SERIES
FIRST PRIZE: Rs. 1,00,000 1297377
SECOND PRIZE: Rs. 50,000 1629125
THIRD PRIZE: Rs. 10,000 1032697
FOURTH PRIZE: Rs. 5,000 1662900
FIFTH PRIZE: Rs. 1,000 (Number of prizes: Five) 1846595 1365873 1585304 1217384 1367130
SIXTH PRIZE: Rs. 500 (Number of prizes: Fifty) Each ticket ending with the last five digits 80062 02904 71925 83467 46446
SEVENTH PRIZE: Rs. 100 (Number of prizes: Five hundred) Each ticket ending with the last four digits 3817 3531 8168 9263 6014
EIGHTH PRIZE: Rs. 50 (Number of prizes: One thousand) Each ticket ending with the last three digits 200

"ET" SERIES
FIRST PRIZE: Rs. 1,00,000 1662543
SECOND PRIZE: Rs. 50,000 1478493
THIRD PRIZE: Rs. 10,000 1270284
FOURTH PRIZE: Rs. 5,000 1707521
FIFTH PRIZE: Rs. 1,000 (Number of prizes: Five) 1363507 1063302 1752793 1913689 1238925
SIXTH PRIZE: Rs. 500 (Number of prizes: Fifty) Each ticket ending with the last five digits 39721 17665 59092 69436 66489
SEVENTH PRIZE: Rs. 100 (Number of prizes: Five hundred) Each ticket ending with the last four digits 7465 7226 1995 9117 8815
EIGHTH PRIZE: Rs. 50 (Number of prizes: One thousand) Each ticket ending with the last three digits 893

"EU" SERIES
FIRST PRIZE: Rs. 1,00,000 1495484
SECOND PRIZE: Rs. 50,000 1119410
THIRD PRIZE: Rs. 10,000 1722111
FOURTH PRIZE: Rs. 5,000 1720708
FIFTH PRIZE: Rs. 1,000 (Number of prizes: Five) 1281760 1986723 1672593 1899488 1575283
SIXTH PRIZE: Rs. 500 (Number of prizes: Fifty) Each ticket ending with the last five digits 10493 69586 57391 54238 86760
SEVENTH PRIZE: Rs. 100 (Number of

# కుష్ఠు రోగ నిర్మూలన

## ప్రారంభ దశలో అతి సులభం

### పునశ్చరణ తరగతుల ప్రారంభిస్తూ గాంధి స్మారక కుష్ఠు నివారణ సంస్థ డైరెక్టరు స్పష్టీకరణ

విజయవాడ, ఏప్రిల్ 18 : ప్రారంభ దశలో చికిత్స చేయుయడంచే కుష్ఠువ్యాధి తప్పక నయం కాగలదని, మామూలుగా ప్రజలు అనుకున్నంత ప్రమాదకర వ్యాధి అదికాదని పార్టీలోని గాంధి స్మారక కుష్ఠువ్యాధి నివారణ సంస్థ డైరెక్టరు డాక్టరు ఎం. ఎస్. నీలకంఠరావు నిన్నిక్కడ స్పష్టం చేశారు.

ప్రారంభ దశలో చికిత్సకు ప్రజలు అనవరంలేదని మామూలు వైద్యులు చికిత్స చేయుయడమ్రానికి కూడా స్పష్టం చేశారు. కుష్ఠువ్యాధి వంశపారం పర్య వచ్చే వ్యాధి కాదని. కుష్ఠురోగుల 20 శాతంలోకన్నా అది అంటు వ్యాధి కూడా కాదని అయన స్పష్టం చేశారు. తరుచు కుష్ఠురోగులు ఇతరులతో కలిసి మెలిసి తిరగటంవల్ల ఒకరి శరీరం మరొకరికి తరుచు తగలటంవల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుందని అనుకోటం కాని, కుష్ఠు రోగుల బట్టలు తాకటంవల్ల ఈ వ్యాధి అంటుకుంటుందని కాని అనుకోటం పొరపాటని కూడా అయన స్పష్టం చేశారు. తరిరంలో విభాగంగానైనా తెల్లటిపొరలుగాగా వుండి నప్పిగాని, దురదగాని, మంటగాని లేక పోవటంతో అందరు నిర్లక్ష్యం చేస్తారన్నారు

డాక్టరు నీలకంటరావు రెండు రోజులపాటు. ఇక్కడ కుష్ఠు వ్యాధి రోగ నిదానం చికిత్సలో కొత్త పద్ధతులు, వైద్యుల పాత్ర అన్న అంశంపై పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సాయంత్రం 5 గంటలకు రైల్వే ఆసుపత్రిలో అయన ప్రసంగించి ఫిలిం ప్రదర్శనం ద్వారా, కుష్ఠు రోగానికి సంభందించిన అనేక విషయాలను వివరించారు. సభకు హాజరైన వైద్యులు అడిగిన అనేక ప్రశ్నలకు అయన సమాధానం చెప్పారు. రైల్వే డివిజనల్ వైద్యాధికారి డాక్టరు కె. వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు.

డాక్టరు నీలకంటరావు తమ ప్రసంగంలో విజయవాడ పట్టణంలో సుమారు 10వేలమంది కుష్ఠు రోగులు వుండవచ్చని, పట్టణంలోని సుమారు 160 మంది వైద్యులు, వైద్యులాక్కొక్కరు 10 కేసులకు చికిత్సచేస్తే పట్టణంలో ఈ వ్యాధి నిర్మూలించవచ్చునన్నారు. ఈ వ్యాధి గుర్తింపబడగానే దాన్ని గురించి మామూలుగా ఘోరంగా భావించటం వల్ల రోగులను ఉద్యోగంనుండి తీసివేయటం ఇండ్లనుండి వెళ్లగొట్టటం జరుగుతోందని, అందువల్ల కుష్ఠు రోగ బిత్తరగాండ్రు పట్టణాలలో పెరిగిపోతున్నారన్నారు.

ప్రాథమిక దశలో చికిత్సచేస్తే వ్యాధి నిర్మూలమై వారు మరల యధా ప్రకారం వృత్తి వ్యాపారాలు చేసుకో కలుగుతారని అవిధంగా వారి భిక్షు కవృత్తికి స్వస్తి చెప్పగలరని పట్టణాలలో భిక్షుకుల సంఖ్య కూడా తగ్గిపోగలదని అయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో 6 లక్షల మంది కుష్ఠు రోగులున్నారని అంచనా అని, దేశం మొత్తం మీద తమిళనాడులో 7 లక్షలుండి అగ్రస్థానం వహిస్తోందని ఆంధ్రప్రదేశ్ ద్వితీయ సానం ఆక్రమిస్తోందన్నారు. తమిళనాడు, ఆంధ్రలో ఈ వ్యాధి ఇంత ఎక్కువగా వుండటానికి కారణం ఇంతవరకు తెలియటంలేదన్నారు. బియ్యం, చేపలు తినటంవల్ల రాదని, వాతావరణ పరిస్థితుల వల్ల, భూసార పరిస్థితులవల్ల కాని ఈ వ్యాధి రావటంలేదని కాని ఆర్థిక అభివృద్ధి జరిగిన మీదట ఈ వ్యాధి నివారణ జరుగుతోందన్నారు.

నెల్లూరుమండికి 5 గురు కుష్ఠురోగులుంచే ఆ ప్రాంతాన్ని కుష్ఠురోగ ప్రాంతాలుగా పరిగణించవచ్చునని, అవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాలు కుష్ఠురోగ ప్రాంతాలే అని డాక్టరు నీలకంటరావు పేర్కొన్నారు.

డాక్టరు కె. ఎల్. రావు తమ నియోజక వర్గంలో ఈ వ్యాధి నిర్మూలన గురించి చాలా శ్రద్ధగాను పట్టుదలగాను వున్నారని అందువల్ల ఇక్కడ వైద్యులలో ఈ వ్యాధి విషయం మంచి పరిజ్ఞానం కలిగించటం కోసం తాము ఈ కృషి ప్రారంభించామని అయన స్పష్టం చేశారు.

# వ్యవసాయదారుల బహుళార్థ

## సాధక సహకార సంఘాలు

### జాతీయ సంఘం సభ్యుడు శ్రీ రణదీర్ సింగ్ సూచన

బెంగుళూరు, ఏప్రిల్ 18 : ప్రభుత్వం వారు భూములు కేటాయిస్తున్న భూములు లేని వ్యవసాయదారులు అవసరాలు తీర్చడానికి బహుళార్థ సాధక వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటు కావాలని వ్యవసాయానికి సంబంధించిన జాతీయ సంఘం సభ్యుడు శ్రీ చౌదురి రణదీర్‌సింగ్ సూచించారు.

మైసూరు రాష్ట్రంలో నాలుగురోజుల పర్యటన జరిపిన తరువాత శ్రీ సింగ్ పత్రికా విలేఖరులతో ప్రసంగించారు.

సన్నకారు రైతులు సహకార సంఘాలుగా ఏర్పడనిదే వారు వారికి కావలసిన వ్యవసాయోపకరణాలను సమకూర్చుకోలేరన్నారు.

రైతులు తమ చిన్న చిన్న కమతాలను అవసరమైతే తమ తమ సహకార సంస్థలకు విక్రయించడానికి అనుమతి ఉండాలన్నారు. ఇలాంటి సహకార సంస్థలు ప్రభుత్వం వారి మిగులు భూములకు, భూదానం భూములకు ఏర్పాటు కావాలని పేటివల్ల పేద కూలీలకు, సమాజంలోని బలహీన వర్గాలకు కూడా పని దొరుకుతుందని అన్నారు.

గ్రామ, బ్లాకు, జిల్లా స్థాయిలలో వ్యవసాయదారుల సంఘాలు ఏర్పాటు కావాలన్నారు. వారు కూడా ఇతర కార్మిక సంఘాలవలె తమ హక్కులకోసం పోరాడగలుగుతారన్నారని శ్రీ సింగ్ విశదీకరించారు.

కమతాల పరిమితుల చట్టం కింద కుటుంబ ధర్మాదాయ సంస్థలు సహా అన్ని రకాల కమతాలు తీసుకు వస్తున్నప్పుడు రోటలకు మినహాయింపులు ఇవ్వడం పట్ల అయన విముఖత వ్యక్తపరచారు.

రాఫీబోర్డువలె ఏలకుకాయం బోర్డు కూడా పని చేయాలన్న వాంచను అయన వ్యక్తపరచారు.

ఈ సంవత్సరాంతంలోపుగా వ్యవసాయ సంఘంవారు వ్యవసాయానికి సంబంధించిన వివిధ అంశములపై 12 తాత్కాలిక నివేదికలు సమర్పిస్తారని అయన ఆశిస్తున్నారు.

—:o:—

## కరుణానిధితో కీటింగ్ చర్చలు

మద్రాసు, ఏప్రిల్ 18 : భారత్‌లో అవిరికారయనారి శ్రీ కెన్నెత్ బి కీటింగ్ ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిని ఆయన నివాసంలో కలుసుకున్నారు. వారుభయులు సుమారు అర్ధగంటసేపు సంభాషించారు. తమిళనాడులో సింధ్ర వ్యవసాయ పథకం, దుర్భిక్ష నివారణ చర్యల అమలును గురించి వారు చర్చించుకున్నట్లు తెలుస్తున్నది.

# మలక్కా సింధుశాఖలో అనుమతి లేకుండా ప్రవేశిస్తే ఎదురుదాడులు

### విదేశ జలాంతర్గాములకు, యుద్ధ నౌకలకు ఇండోనీషియా నౌకాదళ అధిపతి హెచ్చరిక

జకార్తా, ఏప్రిల్ 18 : ముందుగా తెలియజేయకుండా మలక్కా సింధుశాఖను ఉపయోగించే జలాంతర్గాములపై దాడులు జరుపగలమని ఇండోనీషియా నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ సుడామో హెచ్చరించినట్లు జకార్తా దినపత్రిక "ఇండోనీషియా రాయా" నేడు ప్రకటించింది.

అనుమతి లేకుండా ఇండోనీషియా జలాలలో ప్రవేశించే ఎట్టి విదేశీ జలాంతర్గామినైనా సరే ఇండోనీషియా సాయుధ దళాలు ఎదుర్కొంటాయి అని అయన స్పష్టం చేసినట్లు ఆ పత్రిక వ్రాసింది. అనుమతి లేకుండా ఇండోనీషియా జలాలలో ప్రవేశిస్తే అది దేశ సార్వభౌమత్వాన్ని భంగం చేయటమే కాగలదని కూడా అడ్మిరల్ సుడామో అన్నాడట. ముందుగా తెలియజేయకుండా మలక్కా సింధుశాఖలో ప్రవేశించే విదేశీ జలాంతర్గాములకు కూడా అది వర్తిస్తుందని అయన పేర్కొన్నారు.

ఈ సింధుశాఖను వినియోగించదల్చుకున్న విదేశీ యుద్ధనౌకలు ముందుగా ఇండోనీషియా నుండి గాని, మలేసియా నుండి గాని అనుమతి పొందాలి. అయితే మామూలు నౌకలను ఇండోనీషియా అనుమతిస్తుందని కూడా అయన తెలిపారు.

ఇండోనీషియా, మలేసియాల 20 కిలోమీటర్ల సముద్ర ప్రాంత పరిధిని కోరుతున్నాయి. సింధుశాఖను అంతర్జాతీయం చేయటానికి రెండు దేశాలు వ్యతిరేకతను ప్రకటించాయి.

# ఆకాశవాణి

తెలుగులో వార్తలు : ఉ. 7.05 మ. 12.30 సా. 7.05

ఆంగ్లంలో వార్తలు : ఉ.7.02. 8.10, 9.02 మ. 2.00. సా. 6.00 రా. 9.00.

## గురువారం ఏప్రిల్ 20

### హైదరాబాద్—ఎ

(405.4 మీ)

(విశాఖపట్నం:—322.6 మీ)
(కడప:—333.3 మీ)
సా:—5.30 నుండి రా:—10.30 వరకు

ఉ:—6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.45 వాద్య సంగీతం 6.55 పాడి—పంట 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పరిచయం 7.45 లలిత సంగీతం 8.20 విజయ వాడవలె.

మ:—12.05 చిత్రసీమ 12.40కార్మికుల కార్యక్రమము 1.10 వాద్యగోష్ఠి 1.30 హెచ్. ఎస్. గురురాజాబాదార్.

సా:—5.30 మోగూబాయి కుర్డికర్ 6.30 గ్రామలక్ష్మి 7.00 కథావళి 7.15 ఇల్లాలాకిరీ 7.30 మీరుకోరిన పాటలు8.00 ప్రవచనం 8.15 లలిత సంగీతం 8.45 జానపదగేయాలు 9.30 రసమంజరి 10.00 హెచ్. ఎస్. గురురాజాబాదార్ 10.30 జనగణమన.

### హైదరాబాద్—బి

(217.4 మీ)

ఉ:—6.30 వందేమాతరం 7.05లలిత సంగీతం 7.35 ఫిల్మిగానే 8.10 చిత్రసీమ 9.00 మాటేటి మహేందర్ : సితార్.

మ:—2.00 శాస్త్రీయ సంగీత్ 2.20 ఫిల్మిగానే 2.30 శాస్త్రీయ సంగీత్ 2.50 సుగం సంగీత్.

సా:—5.30 కర్ణాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.40 ఫిల్మిగానే 7.05 హిందూస్థానీ సంగీతం 7.20 భారత దర్శిని 8.25 సునందా పట్నాయక్ 9.00 ఫిల్మిగానే9.30 నైరంగ్ 10.30 జనగణమన.

### విజయవాడ

(357.1 మీ)

(విశాఖపట్నం:—322.6 మీ)
ఉ:—6.00 నుండి 9.00 వరకు
మ:—11.45 నుండి 2.30 వరకు

ఉ:—5.55 వందేమాతరం 6.04 భక్తిరంజని 6.55 ప్రబోధగేయటలు 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పాటము 7.45 శుద్ధసంగీత్ 8.20 నాదస్వరం

మ:—11.45 చిత్రతరంగిణి 12.05 ఎస్. గోపాలరత్నం 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పసిడి పంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 నాదస్వరం 2.10చిత్రతరంగిణి.

సా:—5.30 హైదరాబాద్‌వలె 5.55 స్థానిక ప్రకటనలు 6.15 గ్రామలక్ష్మి 6.45 చిత్రతరంగిణి 6.55 కబుర్లు 7.15 పంటసీమలు 7.45 యువభారతి 8.15 పురవేదిక 9.15 లలిత సంగీతం 9.30 రస మంజరి 10.00 ఎస్. గోపాలరత్నం 10.30 జనగణమన.

### మద్రాస్—ఎ

(416.4 మీ)

ఉ:—5.55 వందేమాతరం 6.35 సంగీతామృతం 7.25 సంగీత మంజరి 7.45 సంగీత కవితె 9.04 చిత్రగానం.

మ:—12.00 ప్రత్యేక కార్యక్రమములు 12.04 గాత్రం 12.50 పెళ్లిపై 1.40 చిత్రగానం 1.30 గాత్రం 2.10 వాద్య గోష్ఠి 2.30 పి. పి. వేదవ్యాసరావు.

సా:—5.00 ప్రకటనలు 5.04గాత్రం 6.30 వాద్యసంగీతం 6.55 చిత్రగానం 8.04 భానుమతి గోపాల్ 8.30 పి. పి. వేదవ్యాసరావు 9.15 సంస్కృత కార్యక్రమము 10.00 చిత్రగానం 10.30 చిట్టిబాబు ఏన 11.04 జనగణమన.


నేటి ఆర్థిక సామాజిక పరిస్థితులపై సూటి సవాళ్!!!
రిలీఫ్ ఫిలింస్ సమర్పణ
జీరో క్రిమినల్
తప్పక చూడండి!
విజయవాడ: పూర్ణ 70 MM. వి.
వైజాగ్ : మనోరమ (లక్ష్మి)
పెద్దలకుమాత్రమే!
రామకృష్ణ ఫిలింస్



కలియుగ కుంభకర్ణుడిగా చలం సరికొత్త నటన! కడుపుబ్బ నవ్వులకు చూడండి!
చలం సమర్పించు శ్రీ కల్పన చిత్రవారి
సోమరిపోతు
దర్శకత్వం: బాబూరావు. విరామచంద్రరావు B.A. (మాస్టర్)
నిర్మాత: పూర్ణా
Geetha



"నీకు నాకు మొనగాడు మేసగాళ్ల మేసగాడు! పొంచి పొంచి వున్నాడు అంతు తేలుస్తాడు" ఎవరీ మేసగాడు? ఎవరి అంతు ఎలా తేల్చాడు? చూడండి!
హరికృష్ణా ఫిలింస్ వారి
రాజమహల్
సంగీతం: టి.వి.రాజు * రాజశ్రీ రిలీజ్
MOULIS
Geetha



ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్

బ్యాంకు సిబ్బంది చట్ట విరుద్ధమైన సమ్మె ప్రారంభించి యివ్వటికి, యీరోజుతో రోజులయినప్పటికి, యీ రోజువర మొత్తం 219 బ్రాంచీలలో, 200 బ్రాంచీలు మా ఖాతాదారులకు సేవ చేయుచున్నవని తెలుపుటకు సంతసించుచున్నాము. రానున్న కొద్ది రోజులలోనే మిగిలిన బ్రాంచీలుగూడ పని చేయునట్లు చూచుటకు ప్రయత్నించుచున్నాము.

బ్యాంకులో మా మూలు పరిస్థితి యేర్పడు విషయమై మా బోర్డు ఆఫ్ డైరెక్టర్ల నిర్ణయం యీ క్రింద తెలిపిన విధంగా వున్నది.

(ఎ) ముఖ్య సమస్య అనగా వర్క్‌మెన్, స్టాఫ్ యూనియన్‌కు పూర్తిగా, ఆఫీసర్స్ ఎసోసియేషన్ యివ్వడమా అన్న విషయమై ఉద్యోగులు, వర్క్‌మెన్ మరియు మేనేజిమెంట్ ఈ సమస్య కేవలం బ్యాంకింగ్ పరిశ్రమకేకాక, మొత్తం దేశంలో పుద్యోగి-యజమాని సంబంధముపై దీని ప్రభావము వుండును కాబట్టి, యూనియన్ లేబర్ మినిస్టర్ యా విషయమై క్షుణ్ణంగా పరిశీలించి, దీనికి సంబంధించిన ఇతర మంతులను సంప్రదించి, యిచ్చు సలహాకు కట్టుబడియుండుట. ఈలోగా యూనియన్‌చే యీ విషయమై ఆందోళన జరుపకు డుట.

(బి) సమ్మెకాలమునకు పరిష్కారపద్ధతి "పని లేదు—వేతనం లేదు" పద్ధతి వర్తించును.

(సి) క్రమశిక్షణచర్య తీసుకున్న పుద్యోగుల కేసులను పుద్యోగునుండి తొలగించబడినవారి విషయములలోనూ, యాజమాన్యం అతి సానుభూతితో, పరిస్థితులను దృష్టిలోనుంచుకొని పునఃపరిశీలించగలదు.

యాజమాన్యం అవలంభించుచున్న వాస్తవిక, ఉదార వైఖరి గుర్తించని యూనియన్, మామూలు పరిస్థితులు నెలకొల్పుటకు యాజమాన్యంతో ఒక స్నేహపూర్వకమైన ఒడంబడికకు అనుకూలత చూపునందుకు చింతిస్తున్నాము.

—యందు మా ఖాతాదారులు చూపుతున్న అభిమానమునకు మా కృతజ్ఞత.

మేనేజ్‌మెంట్

ది ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్.



నేడే విడుదల!
అనివార్య కారణాలవల్ల మ్యాట్నీతో ప్రారంభం
BHARANI PICTURES MADRAS 17
భరణి పిక్చర్స్
అంతా మనమంచికే
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: పద్మశ్రీ భానుమతీ రామకృష్ణ
మాటలు: డి. వినరసరాజు
సంగీతం: పద్మశ్రీ భానుమతీ రామకృష్ణ, సత్యం
పాటలు: దాశరథి, ఆరుద్ర, కృష్ణశాస్త్రి
ఫొటోగ్రఫీ: లక్ష్మణ్ గౌర్
స్టూడియో: భరణి
నవయుగ విడుదల
VEEKAY